




న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 84 | వెల : 4 | ఆదివారం 09 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# ఉమెన్స్ డే స్పెషల్

## మహిళల చేతికి మోడీ సోషల్ మీడియా ఖాతాలు

**ఢిల్లీ :**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఒక ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. నారీ శక్తికి గౌరవం తెలియజేస్తూ, ఈ సందర్భంగా తన సోషల్ మీడియా ఖాతాలను మహిళలే నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మోదీ ఒక వీడియోను పోస్టు చేసి, మహిళలకు ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరచిన మహిళలు ఈరోజు ప్రధాని మోదీ సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



ఈ సందర్భంగా న్యూక్లియర్ సైంటిస్ట్ ఎలినా మిశ్రా, స్పేస్ సైంటిస్ట్ శిల్పి సోని, చెస్ గ్రాండ్ మాస్టర్ వైశాలి, స్వయంసంపత్తిగా ఎదిగిన అనిత అనే మహిళలు ప్రధాని మోదీ సోషల్ మీడియా ఖాతాలను నిర్వహిస్తున్నారు. ఈరోజంతా వీరే పోస్టులు చేస్తారు. ఇదే విధంగా 2020 మార్చి 8న కూడా మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలను మహిళలకు అందించిన విషయం తెలిసిందే. ఆ ఏడాది ఏడు మంది మహిళా అచీవర్స్ ఈ ఖాతాలను నిర్వహించారు. మహిళల్లో ప్రేరణ కలిగించేందుకు, వారి విజయాలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మోదీ తెలిపారు.

## చంద్రగ్రహణం తొలగిపోయింది..

### మహిళలకు సీఎం రేవంత్ వరాలు



**హైదరాబాద్ :**మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం అండగా ఉం టుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తెలం గాణలో చంద్ర గ్రహణం తొలగిపో యిందని గత బీఆర్ఎస్ పాలనసుద్దేశించి వ్యాఖ్యానించారు.ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందన్నారు సీఎం రేవంత్. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ సమావేశంలో నిర్ణయించామన్నారు. ఆడబిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టమేమీ కాదని రేవంత్ వ్యాఖ్యానించారు.65 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని సీఎం రేవంత్ తెలిపారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30 లక్షల జతల యూనిఫాం కుట్టించే పని మహిళలకే అప్పగించామన్నారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు.అంతేగాక, ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులుగా మహిళలు అవుతున్నారని సీఎం రేవంత్ చెప్పారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని.. ఇవాళ సీతక్క, సురేఖ మంత్రులు అయ్యారని తెలిపారు.

## అఖిలపక్షానికి బీఆర్ఎస్, బీజేపీ దూరం..

### భట్టి ఏమన్నారంటే?




**హైదరాబాద్ :**కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్ష సమావేశానికి కాంగ్రెస్ ప్రభుత్వం పిలుపునిచ్చిన విషయం తెలిసి ందే. అయితే, ఈ సమావేశానికి ప్రతిప క్షబీఆర్ఎస్ తోపాటు బీజేపీ ఎంపీలు దూ రంగా ఉన్నారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి వివరంగా బుక్‌లెట్ తయారు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు."ఇదే సరైన సమయం – కేసీఆర్ అనూహ్య నిర్ణయం..!!"కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని డిప్యటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## తెలంగాణలో జాతీయ రహదారులపై

# కిషన్ రెడ్డి కీలక అప్డేట్ !

**-రూ.18,772 కోట్లతో రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం**

**-రూ.6,280 కోట్లతో 285 కి.మీ జాతీయ రహదారులు**

**హైదరాబాద్ :**కొత్త రహదారులకు త్వరలోనే ప్రారంభోత్సవంతెలంగాణ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరి ంచారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయ కత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర ప్రధాన



కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, రూ.6,280 కోట్లతో 285 కి.మీ. కొత్త జాతీయ రహదారులను నిరి ్మంచామని స్పష్టం చేశారు. ఇప్పటికే పూర్తయిన రోడ్లను త్వరలో ప్రారంభిస్తామని కిషన్ రెడ్డి ప్రకటించారు. ప్రారంభోత్సవానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ హాజరవుతారని ఆయన అన్నారు.ఆర్ఆర్ఆర్ కు అంచనా వ్యయాం సిద్ధంమ రోవైపు, రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మక చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్ గురించి మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించానని కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక విషయంలో ఇంకా త్రిసభ్య ఒప్పందం కుదరలేదని కిషన్ రెడ్డి తెలిపారు.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి రూ.18,772 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారని దీనికి సంబంధించిన అంచనా వ్యయాన్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నోట్ కూడా సిద్ధమవుతోందని కిషన్ రెడ్డి తెలిపారు.చివరి దశలో హైవేలు, ఫ్లైఓవర్లుఆరాంఘర్ నుండి శంషాబాద్ వరకు ఆరు లేన్ల హైవే ఇప్పటికే పూర్తయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.



## ఢిల్లీలో కూడా అబద్ధాలేనా ?

### రేవంత్ పై హరీష్ రావు ఫైర్

**ఢిల్లీ :**అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఇంకెన్నాళ్లు అప్పుల పేరు చెప్పి తప్పించుకు తిరుగుతారని మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పినంత మాత్రానా అది నిజం కాదని ఆయన అన్నారు.ఢిల్లీలో జరిగిన ఇండియా టుడే కాన్క్లేవ్‌లో తెలంగాణ రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తప్పుడు లెక్కలు వేశారని హరీష్ రావు విమర్శించారు. తెలంగాణ అప్పు రూ.7 లక్షల కోట్లు అని మీరు చేస్తున్న ప్రచారం పూర్తిగా తప్పు అనిరాష్ట్ర అప్పు రూ. 4.17 లక్షల కోట్లు మాత్రమే అని అసెంబ్లీలో సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు ఆధారాలతో సహా వివరించానట్లు గుర్తు చేశారు.

## మగువల రక్షణే మకుటంగా..

# మోడీ పాలనలో మహిళా శకం!

**గుజరాత్ :**గత దశాబ్ద కాలంగా మహిళా భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘా టించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. మహిళల నేతృత్వంలోనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని సగర్వంగా ప్రకటించారు.ఆడపిల్ల ఆలస్యమైతే ఆరా.. మగపిల్లాడైతే మౌనమా?"ఇంటికి ఆడపిల్ల ఆలస్యంగా వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తారు. కానీ, అదే అబ్బాయి ఆలస్యంగా వస్తే ఎందుకు ప్రశ్నించరు? ఈ ధోరణి మారాలి. అబ్బాయిలనూ ప్రశ్నిం చాలి" అంటూ ప్రధాని మోడీ సమాజంలో పాతుకపోయిన వివక్షాపూరిత ధోరణులపై ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో మహిళల భద్రతకు, మహిళలపై జరుగుతున్న నేరాలను



అరికట్టడానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని, చట్టాలను, నిబంధనలను సవరించామని తెలిపారు. అత్యాచారం వంటి కిరాతక నేరాలకు పాల్పడేవారికి మరణశిక్ష విధించేలా చట్టాలను కఠినతరం చేశామని ప్రధాని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన ఆవశ్యకతను ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మ వంటి వారని, వారిని విస్మరిస్తే దేశాభివృద్ధి అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. త్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షలాది మంది ముస్లిం మహిళల జీవితాలను నాశనం కాకుండా కాపాడామని, ఇది మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ప్రధాని తెలిపారు.మహిళా సారథ్యంలో విజయాల వెల్లువమహిళల నేతృత్వంలోని అనేక సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

## మహిళా ఉద్యోగులకు చంద్రబాబు కానుక..!

**ప్రకాశం జిల్లా :**ఏపీలో మహిళా ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గుడ్ న్యూస్ చెప్పారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆప్షన్ ఇస్తామని ప్రకటించింది. దీనికి కొనసాగింపుగా ఇవాళ ప్రకాశం జిల్లా మార్కా పురం టూర్ లో చంద్రబాబు మరో ప్రకటన చేశారు. మహిళా దినోత్సవ కానుకగా మహిళలకు పలు వరాలు ప్రకటించారు.జనాభా సమతుల్యత గురించి సీఎం చంద్రబాబు కొంత కాలంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రానున్న రోజుల్లో దేశం వృద్ధాప్య సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే యువశక్తితో భారత్ ముందుకు వెళ్లాలంటే కుటుంబ నియంత్రణకు దూరంగా ఉండాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది పిల్లలను కనండి అని ఆయన అనేక సందర్భాల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల్ని కనకపోవడం వల్ల, మితిమీరిన జనాభా నియంత్రణ వల్ల పాశ్చాత్య దేశాల్లో ఎదురుతున్న సమస్యలను ఆయన పదే పదే గుర్తు చేస్తున్నారు.



## అయితే అన్న.. లేకుంటే బాబు..

### ఇదేం రాజకీయం షర్మిలక్కా ..!




**అమరావతి:**కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలిగా ఉన్న షర్మిల.. నోటికొచ్చింది మాట్లాడేయడం.. చేతికి వచ్చింది రాసేయ డం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సొంత పార్టీ నుంచే వినిపిస్తు న్నాయి. అయితే.. అన్న.. లేకపోతే బాబు.. ఇదే రాజకీయం అంటూ ఎద్దేవా చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు అన్నపై విరుచుకు పడి.. సొంత పార్టీ ప్రయోజనాలను కూడా తుంగలోతొక్కారన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి సొంతగా పార్టీని నడిపించేందుకు ఆమెకు పగ్గాలు ఇస్తే.. ఆ పని మానేసి వ్యక్తిగత అజెండాతో ముందుకు సాగుతు న్నారు.ఇప్పుడు కూటమి సర్కారుపై విమర్శలు చేస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పుకాదు. కానీ, వాస్తవాలు.. విషయాలు తెలుసుకుని చేసే విమర్శలకు వాల్యూ ఉంటుంది. లేకపోతే.. రాజకీయాల్లో కలుపు మొక్కలుగా మిగిలిపోతారన్న వాదన ఉండనే ఉంది. రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేసిన ప్రకటనపై వ్యంగ్యాస్త్రాలు విసురుతూ.. షర్మిల చేసిన ట్వీట్ విమర్శలకు దారి తీసింది.ప్రస్తుతం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణల్లో ఆర్టీసీ బస్సు.. ప్రయాణాలు ఉచితంగానే అందిస్తున్నారు. అయితే.. అవి ఎంత సక్సెస్ అవుతున్నాయో..

# మీనాక్షమ్మా.. ఇటు చూడమ్మా

- **కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు.. అనుభవరాహిత్యం**
- **ఏడాది గడిచినా వాస్తవ పరిస్థితిని గుర్తించని పలువురు ఎమ్మెల్యేలు**
- **కేడర్ విస్తరణ.. పార్టీ బలోపేతం చేయకుండా మాజీల మాదిరిగా వ్యవహారం**
- **పాత– కొత్త నాయకుల మధ్య కొనసాగుతున్న విభేదాలు.. స్థానికం ముంగిట ఆందోళన**
- **పట్టణాల్లో ఆర్భాటపు ప్రదర్శనలకు అధిక ప్రాధాన్యం**
- **జిల్లా అధ్యక్షుల ఎంపిక పెండింగ్.. మండల, బూత్‌స్థాయి విస్తరణ ఏదీ?**



**మహబూబ్‌నగర్ :** కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టి.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సాధించిన విజయపరంపరను స్థానిక సంస్థల్లోనూ కొనసాగించాలనే ఉద్దేశంతో ఆ పార్టీ కొత్తగా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్‌ను నియమించింది. ఆమె రావడం రావడమే.. నిత్యం పార్టీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. పలు జిల్లాల వారీగా కూడా పార్టీ పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటివరకు కొన్ని జిల్లాల సమావేశాలు పూర్తికాగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాపై కూడా దృష్టి సారించాలని కార్యకర్తలు కోరుతున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 స్థానాలకు గాను 12 స్థానాల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో ఒక స్థానం కట్టబెట్టారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రం అంత సులభంగా విజయం అందించే అవకాశాలు లేవని కొందరు బాహాటంగానే చెబుతున్నారు. సాధారణంగా కాంగ్రెస్‌లో అతి స్వేచ్ఛ ఉంటుంది. ఈ కారణంతో అంతర్గత కుమ్ములాటలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కానీ పార్టీ పైన ఒక ఆదేశం ఇస్తే.. అది కింది వరకు అమలైనప్పుడు మాత్రమే కేడర్‌లో భరోసా ఏర్పడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారిలో మెజారిటీ కొత్తవారే.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**మహిళా సాధికారత, మహిళ అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కార్ నిరంతర కృషి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నఅన్ని రంగాలలో మహిళలదే కీలక పాత్రమహిళా శక్తిని కొనియాడిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి,ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కొత్తగూడెం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం మహిళా అభ్యున్నతి కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో నిరంతర కృషి సాగిస్తుందని చెప్పారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతా వనిలో ఇంకా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వేధింపులు కు వ్యతిరేకంగా, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లు సాధన కోసం మహిళా కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ,సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, స్త్రీ లేనిదే సమాజ పురోగతి లేదని, స్త్రీ దైవంతో సమానమని తల్లిగా, చెల్లిగా, అక్కగా, స్త్రీలను గౌరవించాలని ప్రతి మగాడి విజయం వెనుక స్త్రీ శక్తి కీలకమని, శ్రీ లేనిదే కుటుంబ వ్యవస్థ లేదని, స్త్రీ ఔన్నత్యాన్ని కొనియాడారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం మహిళా కాంగ్రెస్ సాగించే ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ తో పాటు స్వీట్లు పంచుకున్నారు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నను నాయకులు పూలమాలలు వేసి సాల్వాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సత్యభామ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు కొల్లు పద్మ, రుక్మిణి, భద్రమ్మ, తాటి పద్మ , అనూష, రమాదేవి, వాణి రెడ్డి ,పుష్ప ,హైమ, స్వాతి రెడ్డి ,దివ్య, సుప్రియ, విద్య, విజయలక్ష్మి ,పుష్ప, శాంతి ఉమా, మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీతాంబరం ,సుందర్ రాజ్, కనకరాజు, జానీ భాష ,హరి సింగ్, బాల ప్రసాద్, కనుకుంట శ్రీనివాస్, వాసు, సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధుల ఆశ్రమంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ సంబరాలు



తంగళ్ళపల్లి మార్చి 8:

ఈ రోజున "అంతర్జాతీయ మహిళ దినోత్సవం" సందర్భంగా ప్రభుత్వం 75%, ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ అయిన స్వచ్ఛంద సంస్థ 25% నిధులతో నడుపబడుతున మండే పల్లి లోని ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమం లో వుండే మహిళ వృద్ధులకు మరియు సిబ్బంది కి కాంగ్రెస్ నాయకురాలు చందన మరియు శరణ్య వృద్ధులతో కేక్ కట్ చేపించి , సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కో ఆర్డినేటర్ ఎం. మమత, ఎ న్ ఎం సుమేరియా,కుక్మంజుల,మమత పాల్గొన్నారు.

# సమిష్టి ఉద్యమాలతోనే మహిళా చట్టాలు, హక్కులు కాపాడుకోవాలి

**సముచిత స్థానం కోసం మహిళాలోకం ఉద్యమించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషామహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవంవివిధరంగాల్లో సేవలందిస్తున్న మహిళా ప్రముఖులకు ఘన సన్మానం**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కొత్తగూడెం సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు, హక్కులకు పరిరక్షించుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆద్వర్యంలో చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ ను కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన మహిళా సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల అభ్యున్నతికి చేసింది శూన్యమన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అనాదిగా పోరాడుతున్నా నేటికి అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజురోజుకు మహిళలపూ దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, హింస, వివక్షత వంటి దుశ్చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో స్త్రీకి సంపూర్ణ గౌరవం దక్కినపుడు, చట్టాలను పకడ్బందీగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రభుత్వాల చర్యలు చేట్టాలని లేనిపక్షంలో మహిళల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చాలా దేశాల్లో శ్రామిక మహిళల పోరాట దినంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. అన్యాయానికి గురవుతున్న మహళలను చేరదీసి వారికి దక్కేవరకు మహిళా సమాఖ్య కృషి చేయాలనీ సూచించారు. అనంతరం వివిధరంగాల్లో సేవలందిస్తున్న పలువురు మహిళా ప్రముఖులను మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రోత్సహించారు. అనంతరం దిశ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ జిల్లా నాయకులూ సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, సమాఖ్య జిల్లా నాయకులు బారిగేలా సంపూర్ణ, రత్న కుమారి, మామిడాల ధనలక్ష్మి, కూరపాటి విజయలక్ష్మి, మునిగడప పద్మ, మేదిని లక్ష్మి, ధారా లక్ష్మి, భాగ్యలక్ష్మి, నిర్మల, గోనె మణి, పల్నాటి వీణ, షహీన్ షమీన,పోలమూరిధనలక్ష్మి,శాంతి,కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా

## ధరణి ఫౌండేషన్ ఫౌండర్ కనగాల చైతన్య ఆధ్వర్యంలో



భద్రాద్రి కొత్తగూడెం

మార్చి 08. భద్రాచలం పట్టణం లో ప్రముఖ వైద్యులు ఎం.గీత పావని ( ఎండీ. పెడియట్రిక్%ఉ% డీమ్ నేఫ్రాలజీ)వరిని కలిసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ ప్రముఖులు గాదె మాధవ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ వైద్య రంగం లో విశేష సేవలు అందిస్తున్న పావని ని అభినందిస్తూ, ఈ కార్యక్రమం నిర్వహించిన కనగాల చైతన్య ని కూడా భవిష్యత్ లో అనేక కార్యక్రమాలు ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధరణి ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు

# దిశ ప్రొటెక్షన్ వెల్ ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎక్స్ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి,మాట్లాడుతూ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మార్చి 08. కొత్తగూడెం ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలని సమాజంలో గౌరవంగా బతకాలని మహిళలందరి ముఖాల్లో చిరునవ్వులు ఉండాలని కోరుకుంటూ మహిళ సాదాకారత కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మరింత కష్టపడతామని పిలుపునిచ్చారు కొత్తగూడెం ఎక్స్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి పదవిలో లేకపోయినా మున్సిపల్ శానిటేషన వర్కర్స్ తమ అభిమాన నాయకురాలు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడానికి తమ నివాసానికి వచ్చి కేక్ కట్ చేయటం జరిగింది కాపు సీతలక్ష్మి ని శాలువాతో ఘనంగా సత్కరించిన శానిటేషన్ వర్కర్లు తాను వర్కర్లకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా అని వారి సమస్యలని పరిష్కరించడానికి నాకు పదవితో పనిలేదు నిరంతరం అందుబాటులో ఉంటా అని శానిటేషన్ వర్కర్లకి భరోసా ఇచ్చిన ఏకైక డైనమిక్ లేడీ కొత్తగూడెం ఎక్స్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి

# మిర్యాలగూడ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలు

**బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంటు కవిత, చిత్రం ఉమా,బీసీ జేఏసీ కో- కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ ల ఆధ్వర్యంలో పలువురు మహిళలకు సన్మాన సత్కారాలు**



మిర్యాలగూడ 08 మార్చి,( న్యూస్ : 9 )

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల విజేత డిగ్రీ ప్రైవేట్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంటు కవిత,చిత్రం ఉమా,బీసీ జేఏసీ కో- కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖ మహిళలకు సన్మాన సత్కారాలు చేసిన అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ మహిళల అభ్యున్నత కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని వాటి ద్వారా మహిళలను కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో కళాశాలలో యొక్క విద్యార్థులు పాల్గొనగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతికి మరియు వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గమని తెలియజేస్తూ... సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తద్వారా సమాజంలోని మహిళల పట్ల వివక్షత తోపాటుగా లైంగిక ఆకృత్యాలను అడ్డుకట్ట వేయవచ్చునని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మహిళలు వ్యాఖ్యానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత,చిత్రం ఉమా,ఎస్సీ జిల్లా అధ్యక్షులు,విశిష్ట అతిథులుగా డాక్టర్ వాసంతి,డాక్టర్ దివ్య రేణుక,శ్రీదేవి లాయర్,కవిత హాస్టల్ వార్డెన్, ప్రధానోపాధ్యాయులు అరుణ,పూలమ్మ, హాజరయ్యారు. అలాగే అతిథులుగా బీసీ సంఘం నాయకులు ముజ్జ రామ కృష్ణారావు,చేగొండి మురళీ యాదవ్,గుండెబోయిన నాగేలశ్వ రరావు యాదవ్,కె.సురేష్ యాదవ్,రాజ్ కు మార్,ఫయాజ్, మరియు జిల్లా బీసీ అధ్యక్షులు నాయకులు చక్ర హరి రామ రాజు,సత్యనారాయణ శంకర్ ముదిరాజ్ తో పాటుగాపాల్గొన్నారు

# నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మార్చి 08. కొత్తగూడెం మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు, ఈ సందర్భంగా న్యాయవాది మల్లెల ఉషారాణి నిర్భయ ఫౌండర్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని నేడు మహిళా అవని నుండి అంతరిక్షం వరకు తన ప్రతిభను కనబరు స్తుందని కాబట్టి సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలు కల్పించి,మహిళలను గౌరవిం చాలని అన్నారు ఈ కార్యక్రమంలో నిర్భయ ఉపాధ్యక్షురాలు కె. మునిల,కె. రాణి, సెక్రటరీ. శిరీష,, సరిత,,సుశీల కిరణ్మయి, రమ్య,అనుష తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం, ఘనంగా జరిపిన: సెయింట్ జోన్స్ హై స్కూల్



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-

పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో స్థానిక సెయింట్ జాన్స్ హై స్కూల్ స్కూల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగినవి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెవరెండ్ ఫాదర్ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మార్చి 8 న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మహిళల హక్కులు మరియు సాధికారత కోసం గౌరవించటానికి, ఉద్ధరించడానికి మరియు వాదించడానికి ప్రపంచ వేదికగా పనిచేస్తుంది, వారి విజయాలు మరియు సమానత్వం కోసం కొన సాగుతున్న పోరాటాన్ని హైలైట్ చేస్తుంది. మహిళల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి, సమాజానికి వారి ముఖ్యమైన సహకారాన్ని గుర్తించడానికి మరియు మహిళా సాధికారతను ప్రోత్సహించలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెవరెండ్ ఫాదర్ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ అనంతరం మహిళ మహిళ టీచర్లచే కేక్ కటింగ్ చేయడం జరిగింది విద్యార్థులు న్యాత్య ప్రదర్శనలు సంస్కృతి కార్యక్రమంలో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సిస్టర్ బినోమా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల ఎస్ పి గా బాధ్యతలు స్వీకరి ంచిన గిటే మహేష్ బాబాసాహెబ్ ఐ పి ఎస్



రాజన్న సిరిసిల్ల మార్చ్ 8

శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో అఖిలేష్ మహాజన్ ఐపీఎస్ గారి నుండి నూతన ఎస్పీగా శ్రీ గిటే మహేష్ బాబాసాహెబ్ఐపీఎస్(2020) గారు బాధ్యతలు స్వీకరించారు. మహేష్ బాబా సాహెబ్ ఐపీఎస్ గారు ములుగు జిల్లా ఎస్పీగా పనిచేసి బదిలీపై సిరిసిల్లకు వచ్చారు. ఇప్ప టివరకు ఇక్కడ పని చేసిన ఎస్పీ అఖిలేష్ మహాజన్ గారు అదిలాబాద్ ఎస్పీగా బదిలీ అయ్యారు.

# ప్రతి శనివారంశ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయం తో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం



**న్యూస్9పల్నాడుజిల్లాప్రతినిధి:-**పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహాయంతో ప్రతి శనివారం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమానికి ఈ వారం దాతలుగా ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, మాడిశెట్టి నరసింహారావు ధర్మపత్ని పుష్పలత, గుండా పూర్ణచంద్రరావు ధర్మపత్ని కమల కుమారి, వందనపు వెంకటేశ్వర్లు ధర్మపత్ని సత్యవతి, జవ్వాజి శ్రీనివాసరావు ధర్మపత్ని బుచ్చమ్మ, కోనేటి కోటయ్య ధర్మపత్ని వెంకమ్మ కుమారుడు కోనేటి చిన్న నరసయ్య వీరందరు ఈ వారం సహకరించిన జరిగినది, నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, కందుకూరి దేవి, చింతా సుశీల, ఊటుకూరు వాణి, సూరే ధనలక్ష్మి, చింతల శారద, భవనారి అనంతలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, ఇమ్మడిశెట్టి కోమలి, బొగ్గారపు పార్వతి, గుండా ప్రసన్న,ఊటుకూరి వెంకాయమ్మ చింతా రేణుక, తదితరులు నారాయణ

# కారంపూడి తహాశీల్దార్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో సోమవారం నుంచి తహాశీల్దార్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కారంపూడి తహాశీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా మండల స్థాయి అధికారులు అందరూ తహాశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని చెప్పారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సోమవారంపబ్లిక్గ్రీవెన్స్జరుగుతుందనితెలిపారు.

# భూములు లేకపోతే జీవనోపాధి కోల్పోతాం: రైతులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కారంపూడి మండలం,పేటసన్నెగండ్ల వాసులు శనివారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును కలిసి మా భూములు మాకు ఇప్పించాలి అంటూ వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి. పల్నాడు జిల్లా ఇంచార్జ్. గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి.. కలెక్టర్ ను కలిసి రైతులకి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట మాట్లాడుతూ.. కారంపూడి రెవెన్యూ అధికారులు ఈ భూమి ప్రభుత్వ భూమి అంటూ ఐదు చోట్ల నోటీసులు అంటించరని రైతులు తెలిపారు. గ్రామంలో సుమారు 800 ఎకరాల భూములు ఉన్నాయని తిరిగి ప్రభుత్వంకి అప్పగించాలంటూ నోటీసులో ఉందన్నారు. ఎన్నో ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న భూములు అని తిరిగి ఇచ్చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని గ్రామంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు భూములు వదిలేసి వెళ్ళమంటే మేము ఎక్కడికి వెళ్లాలంటూ మీడియా ముందు వాపోయారు. మేము ఆ పొలం చేసుకోకపోతే.. తినడానికి తిండి కూడా దొరకదు అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి.. శ్వాసత పరిష్కారం చూపాలని రైతుల డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పొలాలని నమ్ముకొని.. వేలాది కుటుంబాలు బతికాయి అని తెలిపారు. మమ్మల్ని పొలాలు వదిలేసి వెళ్ళమంటే.. మాకు చావు తప్ప మరొకటి దిక్కు లేదని వాపోయారు. రైతుల వెంట చప్పిడి రాము, భూసా. రామాంజనేయులు, నంబూరి సైదయ్య, కొంగర లక్ష్మీనారాయణ, నేలపాటి సాంబశివరావు, తోడేటి. వెంకయ్య, గాడిపత్తి పూర్ణ, చావా వీరాంజనేయులు, రైతులు, గ్రామస్తులు వెళ్లారు.

# చీఫ్ విప్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భ ంగా శనివారం వినుకొండ పట్ట ణంలోని ప్ర భుత్వ చీఫ్ విప్ క్యాంపు కార్యా లయంలో మ హిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరు పుకున్నారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ప్ర భుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు హాజరై ఏర్పాటు చేసిన కేక్ నికట్ చేసి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ శా సనస భ్యులు మక్కెన మల్లికార్జున రావు కౌన్సి లర్లు పెద్ద సంఖ్యలో మహిళలు,పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు పాల్గొన్న మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేలు





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
నరసరావుపేట పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందం రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, పాల్గొని మహిళలకు మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన పలు చేతి వృత్తుల స్టాల్స్ ను పరిశీలించారు. మహిళలకు కుట్టు మిషన్లు ఆటో వంటి స్వయం ఉపాధి పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉద్యోగులు మహిళలు పాల్గొన్నారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు మహిళ ఉద్యోగస్తులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో మృతి చెందిన కుటుంభానికి టిడిపి నేతలు సాయం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కారంపూడి పట్టణానికి చెందిన బైక్ మెకానిక్ పెనుగొండ్ల బ్రహ్మయ్య అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకున్న సంఘటన తెలి సింద ే.విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు శని వారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ స భ్యుల ను పరామర్శించి మాచర్ల శాసన స భ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సాయంగా ఇరవైవేల రూపా యలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్ లో కూడా అన్ని విధాలుగా ఆ కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటాం అని చెప్పి వారి కి భరోసాగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమ ంలో మునుగోటి సత్యం ,జిల్లా అధికార ప్రతిని ధి గోళ్ల సురేష్ యాదవ్,మాజీ మండల అధ్య క్షులు చప్పిడి రాము,మాజీ కో ఆప్షన్ సభ్యులు తండా మస్తాన్ జానీ, పలిశెట్టి రాఘవ,బొమ్మిన శేషగిరి, బొల్నేది తోటనరసింహారావు, కోటే శ్వరరావు, రెస్టారెంట్ సుబ్బారావు, ఎనుగొండ్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడే పేదలను ఆదుకోవడానికి కూటమిప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది : మాజీమంత్రి ప్రత్తిపాటి



## - 46 పేద కుటుంబాలకు రూ.40లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన పుల్లారావు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య చికిత్స కోసం తగిన సహాయం అందించాలంటూ ప్రభుత్వానికి విన్నవించుకున్న పేదలకు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎమ్.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 46 మందికి రూ.40,06,027ల చెక్కుల్ని స్వయంగా అందించిన మాజీమంత్రి, వారి ఆర్థిక మరియు కుటుంబపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేదలను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ముఖ్యంగా వివిధ రకాల అనారోగ్య సమస్యలో బాదపడేవారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని పుల్లారావు తెలిపారు. ప్రభుత్వానికి విన్నవించుకున్న పేదలకు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎమ్.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటికే రూ.25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్యబీమా అందించేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మాద్దుమాల రవి, కుర్రా రత్తయ్య, గంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సమాజానికే వెన్నుముక: గంగాధర్ జానకిరామయ్య



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సత్తనపల్లి లో గవర్నమెంట్ హాస్పిటల్లో గైనకాలజిస్ట్ గా చేస్తున్నటువంటి సుజాత మరియు ఆస్పత్రిలో ఆర్ఎంఓ శోభారాణి ప్రజా చైతన్య భారతి వారు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ మరియు ప్రజా చైతన్య భారతి అధ్యక్షులు దోపగుంట్ల జానకిరామయ్య పాల్గొన్నారు.
స్త్రీ లేకపోతే జననం లేదు.గమనం లేదు.జీవం లేదు.సృష్టే లేదు అని ఆయన అన్నారు.
అలాంటి మహిళలు మన సమాజానికి వెన్నెముక. వారు తల్లిగా, సోదరిగా, కూతురిగా, భార్యగా, స్నేహితురాలిగా, అధ్యాపకురాలిగా, శాస్త్రవేత్తగా, నాయకురాలిగా, ప్రతి రంగంలోనూ విశ్వమంతా వ్యాపించి తమదైన ముద్ర వేస్తున్నారు. ఇంతటి కీలక పాత్ర పోషిస్తున్న స్త్రీమూర్తులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ బి లక్ష్మణరావు, వైవిఎం సుజాత, మరియు ప్రజా చైతన్య భారతి సభ్యులు ప్రేమ్ కుమార్, ఆంజనేయులు మల్లేశ్వరరావు ప్రసాదు, పెద్దన్న, నాసరయ్య,హరిబాబు, నాగేశ్వరరావు, రామకోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం.... అమ్మితే చర్యలు తప్పవు: మున్సిపల్ కమిషనర్. హరి బాబు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
చిలకలూరిపేట ముఖ్యమంత్రి వారి ఆదేశముల ప్రకారం ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము లో భాగముగా ది. 08.03.2025న మున్సిపల్ కార్యాలయము లోని కమీ షనర్ ఛాంబర్ నందు మునిసిపల్ కమీషనర్ పి. శ్రీహరి బాబు అధ్యక్షతన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో, ప్లాస్టిక్ హెూల్ సేల్ మరియు రిటైల్ వర్తక సంఘాలు, వివిధ వర్తక వ్యాపార సంఘ సభ్యులతో సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా కమీషనర్ మాట్లాడుతూ ది. 15.03.2025నుండి చిలకలూరిపేట పట్టణంలో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడమైనది అని వీటికి బదులుగా ప్రజలు క్లాత్, నూలు మరియు జనపనారతో తయారు చేసిన బ్యాగులు వాడవలెను అని తెలిపియున్నారు, అదే విధముగా పట్టణము లో ప్లాస్టిక్ కవర్లు మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించిన లేదా అమ్మిన యెడల రూ 2,500/- నుండి రూ. 5,000/- ల వరకు జరిమానా విధించబడును అని తెలియజేయడమైనది. కావున దీనికీ అందరు పట్టణ ప్రజలు మరియు వ్యాపార వర్తకులు అందరు చిలకలూరిపేట పట్టణమును ప్లాస్టిక్ రహిత పట్టణముగా తీర్చి దిద్దుటకు సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమము లో కమీషనర్ తో శానిటేరి ఇన్స్పెక్టర్లు రమణ రావు, సునీత మరియు శానిటరి సెక్రట్రి లు పాల్గున్నారు.



# సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే చదలవాడ



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో 30 మందికి ?37,48,000/- చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డ చదలవాడ అరవింద బాబు అందజేశారు చెక్కులు అం దుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే డా"చదలవాడ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కోట సెంటర్ నందు రోడ్ సేఫ్టీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పారిశుద్ధ్య మహిళా కార్మికులతో కలిసి రోడ్లను ఉడిచారు. పారిశుద్ధ్య కార్మికులకు రిఫలెక్ట్ జాకెట్లను అందించారు నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కుటుంబాన్ని కాపాడే బలం సమాజంలో వెలుగు నింపే శక్తీ మహిళకు మాత్రమే సాధ్యమని మహిళల అంటేనే అభివృద్ధి సమాజ పురోగతి మహిళా సాధికారిత సాధ్యమైనప్పుడే దేశాభివృద్ధి పూర్తిగా సాకారమవుతుంది. అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగాలని కోరుకుంటూ అదేవిదంగా మహిళల అభ్యున్నతి కొరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు సమాన హక్కును అన్న ఎన్టీఆర్ కల్పించారాని అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం నాడు డ్వాక్రా పథకాన్ని తీసుకువచ్చారాని దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం. అదేవిదంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిచనున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.




# సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే చదలవాడ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో 30 మందికి ?37,48,000/- చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డ చదలవాడ అరవింద బాబు అందజేశారు చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# లోక్ అదాలత్ లో అవార్డు అంతిమ తీర్పు.వి.విజయ్ కుమార్ రెడ్డి,,,సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ ,చైర్మన్ మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్,,సత్తెనపల్లి..

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
శనివారం భారతదేశ వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి లో ఉన్న నాలుగు న్యాయస్థానాల పరిధిలో లోక్ అదాలత్ రెండు బెంచులుగా జరిగింది.మొదటి బెంచ్ సబ్ కోర్టు పరిధిలో ఉన్న కేసులు మరియు పి.ఎల్.సి లు పరిష్కరించ బడినాయి. ఈ బెంచ్ కు న్యాయమూర్తిగా సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వి.విజయ్ కుమార్ రెడ్డి లోక్ అదాలత్ సభ్యులుగా దివ్వెల శ్రీనివాసరావు. లు పాల్గొన్నారు.రెండవ బెంచ్ సత్తెనపల్లి పట్టణంలో ఉన్న ప్రిన్సిపల్ జూనియర్ కోర్టు,మొదటి అదనపు సివిల్ కోర్టు మరియు రెండవ అదనపు సివిల్ కోర్టు పరిధిలో ఉన్న కేసులు మొత్తాన్ని ఈ రెండవ బెంచ్ లో పరిష్కరించ బడినాయి. ఈ బెంచ్ కు ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్ న్యాయ మూర్తిగా , లోక్ అదాలత్ సభ్యులుగా న్యాయవాది గంటా వెంకట శివలు



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యాలయంలో పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.సుధీర్ భార్గవ రెడ్డి కామెంట్స్ ముందుగా అక్క చెల్లెమ్మలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ పక్షపాత పార్టీ జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట చేశారు. 30 లక్షల ఇళ్ల పట్టాలు మహిళల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఘనత మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కే దక్కుతోంది. అక్క చెల్లెమ్మలందరికీ అండగా ఉంటా. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైన్ పర్సన్ లక్ష్మీ తులసి సాంబశివరావు, 13వ వార్డు కౌన్సిలింగ్ బండి రాజ్యలక్ష్మి మల్లికార్జున్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ లోక కళ్యాణి మాధవ, పదో వార్డు కౌన్సిలర్ పెద్దింటి గోవిందమ్మ చిట్టి, కో ఆప్షన్ నెంబర్ కొనతం స్వాతి, డాక్టర్ అనిత, శివమ్మ, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో మహిళా శక్తిని ఎవరూ ఆపలేరు
## పి ఈ ఎస్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మోహన రూప

**కుప్పం మార్చి 08,** :ప్రపంచంలో మహిళా శక్తిని ఎవరు ఆపలేరని మెడికల్ కళాశాల ప్రొఫెసర్ మోహన రూపా అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మోహన రూప మాట్లాడుతూ ప్రధానంగా లింగ వివక్షతను తగ్గించేందుకు, మహిళా సాధికారితను పెంపొందించేందుకు పురుషలతో సమానంగా అవకాశాలు కల్పించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటామని పేర్కొన్నారు. బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు మాట్లాడుతూ కార్మిక ఉద్యమాల ఫలితంగా మహిళా దినోత్సవం ఏర్పడిందని వివరించారు. విదేశాలలో ప్రారంభమైన ఈ మహిళా దినోత్సవం 1977లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా హక్కుల దినోత్సవం గా పరిగణించారని తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజు మాట్లాడుతూ మహిళల ఆర్థిక సామాజిక రాజకీయ విజయాలను గుర్తించడమే కాకుండా వారి స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ కోదండరామయ్య,

# వృద్ధాప్యం త్వరగా రాకుండా ఈ ఆహారాలు తినండి!

మన పూర్వీకులతో పోల్చుకుంటే మనం చాలా త్వరగా వృద్ధాప్యం బారిన పడుతు న్నాం. శారీరకంగా కూడా బలహీనులుగా ఉంటున్నాం. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలతో ఇబ్బంది పడుతున్నాం. మనం వృద్ధాప్యం త్వరగా రాకుండా ఉండాలంటే ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మ దించేలా చేయడానికి కొన్ని రకాల ఆహారాలు ఉపయోగపడతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. వాటి గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం.వృద్ధాప్యాన్ని నివారించే గ్రీన్ టీశారీరకంగా ఆరోగ్యంగా ఉండడంలో ఆహారం పాత్ర ఎంతో ఉంటుంది. రోజు మనం తీసుకోవలసిన యాంటీ ఏజింగ్ ఆహారాలను తీసుకుంటే అకాల వృద్ధాప్యాన్ని నివారించవచ్చు. అలాంటి వాటిల్లో మనం తీసుకోవలసినది గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీ లో పాలీ ఫినాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అకాల వృద్ధాప్యాన్ని నివారించడంలోనూ, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ ఎంతగానో సహాయపడతాయి. కాబట్టి గ్రీన్ టీ ని తాగడం మంచిది.సాల్మన్ వంటి కొవ్వు చేపలు ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్, ప్రోటీన్, సెలీనియం తదితర అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజిన్ ఉత్పత్తిని పెంచి ఆరోగ్యకరంగా చర్మం ఉండేలా చేస్తాయి. ఫలితంగా చర్మం వృద్ధాప్యం బారిన పడకుండా ఎక్కువ కాలం ఉంటుంది. ఇక ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్లు కూడా చర్మాన్ని సూర్య కాంతి హాని నుండి కాపాడడంలో ముందుంటాయి.నిదానంగా చర్మ వృద్ధాప్య ప్రక్రియచర్మ వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేస్తాయి. ఇక అవిసె గింజలలోనూ, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్, ఆల్ఫా లినోలెనిక్ ఆమ్లంతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన చర్మాన్ని కాపాడడానికి ఎంతగానో సహాయపడతాయి. వీటిని యూజ్ చేయడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. ఇక దాని వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి.చర్మాన్ని కాపాడి వృద్ధాప్యం తగ్గించే ఆహారంఇవి మన చర్మం మరమత్తు చేయడానికి ఎంతగానో సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యకాంతి హాని నుండి కాపాడుతాయి. ఇక పాలకూరలో బోలెడు పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. వారానికి రెండు మూడుసార్లు పాలకూర తింటే చర్మం అందంగా మెరిసిపోతుంది.ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని ధృవీకరించలేదు.



# శనీశ్వరుడి ప్రభంజనం ఈ రాశులకు అద్భుత ధనయోగం

నవగ్రహాల్లో కీలకమైన శనిదేవుడు కర్మ ప్రదాత. కర్మల ప్రకారం ఫలితాలను ఇస్తుంటాడు. అత్యంత శక్తివంతమైన శనిదేవుడు ప్రసన్నమైతే చింకి గుడ్డలు వేసుకొని తిరిగి కటిక పేదవాడు కూడా మహారాజు అవుతాడు. కానీ న్యాయం, నీతి, నిజాయితీకి పట్టం కడితేనే ఇవన్నీ లభిస్తాయి. అందుకే శనిదేవుడిని న్యాయదేవత అంటారు. ప్రతి రెండున్నర సంవత్సరాలకు ఒకసారి మాత్రమే రాశిని మారుస్తుంటాడు. అత్యంత నెమ్మదిగా కదిలే గ్రహం కూడా శని. కొన్ని సంవత్సరాల తర్వాత శనిదేవుడు కొన్ని రాశులపై చల్లని చూపును ప్రసరించబోతున్నాడు. దీనివల్ల వారు పొందే లాభాలు అనంతం. ఆ రాశుల వివరాలను తెలుసుకుందాం.కర్కాటక రాశిస్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి శుభకార్యాల్లో పాల్గొంటారు. ఎప్పటినుంచో ఉన్న న్యాయ సంబంధిత వివాదాల్లో కోర్టు తీర్పు మీకు అనుకూలంగా వస్తుంది. అన్నదమ్ములతో సఖ్యత ఏర్పడి అందరూ కలిసిమెలిసి ఉంటారు. ఒకర్నొకరు సహాయం చేసుకుంటారు. డబ్బుకు సంబంధించిన నిర్ణయాల్లో బయటి వ్యక్తులతో వివాదాలు ఏర్పడే అవకాశం ఉంది. సాధ్యమైనం తవరకు మౌనంగా ఉండటం, లేదంటే అవసరమై మేర మాట్లాడటం మీకు మేలు చేస్తుంది. లేదంటే వివాదాలు చాలా పెద్దవి అవుతాయి.సింహ రాశిఈ రాశివారు స్తిరాస్థి రంగంలో బాగా రాణిస్తారు. క్రయవిక్రయాలు ఊపందుకుంటాయి. అనుకున్న పనులన్నీ సులువుగా పూర్తిచేస్తారు. అనుకోకుండా వీరికి లాటరీ తగిలే అవకాశం ఉంది. దీనివల్ల సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. వచ్చిన డబ్బును తిరిగి రెట్టింపు చేసేలా పెట్టుబడి పెట్టడంలోనే మీ విజయం దాగివుంది. లేదంటే గతంలోలానే ఆర్థిక పరిస్థితి మారుతుంది. పెద్దల సలహా తీసుకొని ఆ ప్రకారం పెట్టుబడులను పెట్టాలి.

# చైనా, పాక్ సంబంధాలపై ఆర్మీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు



**చైనా :**చైనా, పాకిస్థాన్‌ల కుట్రపూరిత సంబం ధాలను భారత్ తప్పక గుర్తించాల్సిన అవసరం ఉందని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, రెండు దేశాల మధ్య బంధం వర్చువల్ డొమైన్‌లో వందశాతం ఉందని పేర్కొన్నారు. అలాగే భౌతికంగా పరిశీలించినప్పుడు, పాకిస్థాన్ చైనాలో తయారైన మిలిటరీ ఉత ్పత్తులను విస్తృతంగా వినియోగిస్తోందని వివరించారు.– యుద్ధ ముప్పు పెరుగుతున్న పరిస్థితిభారత్ రెండువైపుల నుంచీ యుద్ధ ముప్పును ఎదుర్కొంటోందని జనరల్ ద్వివేది స్పష్టం చేశారు. వేసవి సమీపిస్తున్న కొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదని, ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.– ఉగ్రవాద కట్టడిలో భారత సైన్యం పురోగతిభారత సైన్యం ఉగ్రవాద కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటోందని ద్వివేది వెల్లడించారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయని తెలిపారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని పేర్కొన్నారు.– పర్యటన పెరుగుతోందని ఆర్మీ చీఫ్ వ్యాఖ్యభారత సైన్యం తీసుకున్న చర్యల ఫలితంగా దేశంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతోందని ద్వివేది తెలిపారు. ఉగ్రవాదం తగ్గుముఖం పట్టడంతో, ప్రజలు స్వేచ్ఛగా ప్రయాణించే పరిస్థితి ఏర్పడిందన్నారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసి, సైన్యం సిద్ధంగా స్పష్టం చేశారు.

# నా భార్యనే నా క్రెడిట్ కార్డ్ బిల్లులు చెల్లిస్తుంది : నారా లోకేష్



**అమరావతి:**తెలుగు దేశం పార్టీ (టీడీపీ) ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎన్డీటీవీ కాన్‌క్లేవ్‌లో పాల్గొని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ నిర్వహి ంచిన ఈ ఇంటర్వ్యూలో, ఇంటి వ్యవహారాలు, మహిళల భాగస్వామ్యం, కుటుంబంలోని స్త్రీల శక్తి గురించి లోకేష్ మాట్లాడారు.– భార్య బ్రహ్మణి కీలక పాత్రమహిళా దినోత్సవం సందర్భంగా రాజ్‌దీప్ సూటిగా లోకేష్‌ను ఆయన భార్య నారా బ్రహ్మణి, తల్లి నారా భువనేశ్వరి గురించి ప్రశ్నించారు. వీరిద్దరూ తమ బిజినెస్, కుటుంబ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. దీనికి స్పందించిన లోకేష్ "ఇప్పటికీ నా క్రెడిట్ కార్డ్ బిల్లు నా భార్య బ్రహ్మణి కడుతుంది" అని సరదాగా వెల్లడించారు.– బిజినెస్, కుటుంబ బాధ్యతల సమతుల్యంబ్రహ్మణి బిజినెస్‌లో డైరెక్టర్‌గా వ్యాపారాలను సమర్థవంతంగా నడుపుతూ, మా కొడుకును చూసుకుంటూ, ఇంటి వ్యవహారాలనూ సమతుల్యం చేస్తోంది. మా అమ్మ, మా భార్య మా ఇంటి మూలస్తంభాలు," అని లోకేష్ చెప్పారు. బ్రహ్మణి విజయవంతమైన వ్యాపారవేత్తగా మారడంలో ఆమె కృషిని లోకేష్ అభినందించారు.– వర్క్-లైఫ్ బాలన్స్ నేర్చుకోవాలంటే బ్రహ్మణినే ఆదర్శంతాను బ్రహ్మణి నుండి నేర్చుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటని అడిగిన ప్రశ్నకు లోకేష్ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. "నేను బ్రహ్మణిని నుండి ఏదైనా నేర్చుకో వాలంటే అది 'వర్క్-లైఫ్ బాలన్స్'. ఆమె ఒకవైపు వ్యాపార బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. మరోవైపు కుటుంబాన్ని సమర్థంగా నిర్వహిస్తుంది" అని లోకేష్ పేర్కొన్నారు.– మహిళల శక్తికి గుర్తింపుఈ ఇంటర్వ్యూలో మహిళల శక్తి, వారి ప్రాధాన్యత గురించి లోకేష్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. మహిళలు ఎలాంటి రంగంలోనైనా తమదైన ముద్ర వేయగలరని, కుటుంబాన్ని, ఉద్యోగాన్ని సమర్థంగా నిర్వహించగలరని ఆయన అభిప్రాయపడ్డారు.నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు, నేటి సమాజంలో మహిళల పాత్ర, వారి శక్తిని గుర్తించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశాయి. కుటుంబాల్లో మహిళల కీలక పాత్రను మరింత పదిలం సూచించారు.

# భార్యను చదువు మానేయమనడంపై కోర్టు సంచలన తీర్పు!



**మధ్యప్రదేశ్ :**భార్యభర్తల విడాకులకు సంబంధించిన కేసుల్లో వారి వివాహం రద్దు కావడానికి పలు రకాల కారణాలుంటాయనే సంగతి తెలిసిందే. అ కారణాల్లో తాజాగా.. భార్యను చదువును ఆపమని బలవంతం చేయడం చేరిందని చెప్పొచ్చు! ఈ సవ ంయంలో.. ఒక వ్యక్తి తన భార్యను చదువును ఆపమని బలవంతం చేయడంతో.. వారి వివాహాన్ని కోర్టు రద్దు చేసింది.అవును... తాజాగా మధ్యప్రదేశ్ హైకోర్టు ఒక వివాహాన్ని రద్దు చేసింది. ఇందులో భాగంగా... ఒక వ్యక్తి తన భార్యను చదువు ఆపమని బలవంతం చేయడం, ఆమె కలలను నాశనం చేయడంతో సమానం అని.. చదువుకొని లేదా తనను తాను మెరుగుపరుచుకోవడానికి ఇష్టపడని వ్యక్తితో జీవించమని ఒత్తిడి చేయడం మానసిక క్రూరత్వానికి సమానమని పేర్కొంది.హైకోర్టు ఇండోర్ బెంచ్.. ఒక మహిళ పిటిషన్ ఆధారంగా ఆమె వివాహాన్ని రద్దు చేస్తూ ఈ వాఖ్యలు చేసింది. ఇందులో భాగంగా... విద్య అంటే జీవితానికి సిద్ధం కావడం మాత్రమే కాదు.. అది జీవితమే అని అమెరికన్ తత్వవేత్త జాన్ డ్యూయి చెప్పిన కోట్ ను ఇక్కడ ఉదహరించింది!వివరాల్లోకి వెళ్తే... తన భర్తతో విడిపోవాలని ఓ మహిళ షాజాపూర్ జిల్లాలోని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా.. న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో.. ఆ మహిళ హైకోర్టులో అప్పీల్ చేసింది. తన అప్పీల్ లో 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత 2015లో షాజాపూర్ కు చెందిన వ్యక్తిని వివాహం చేసుకున్నట్లు పేర్కొంది. అయితే.. వివాహం తర్వాత ఆమె చదువు కొనసాగించాలని కోరగా.. అందుకు ఆమె అత్తమామలు అంగీకరించలేదు. భర్త కూడా తిరస్కరించారు! ఈ నేపథ్యంలో కేసు వివరాలు, ఇరువైపుల వాదనలు పరిశీలించిన తర్వాత.. ఫ్యామిలీ కోర్టు ఆదేశాలను జస్టిస్ వివేక్ రుసియా, జస్టిస్ గజేంద్ర సింగ్ లతో కూడిన డివిజన్ బెంచ్ రద్దు చేసింది.ఈ సందర్భంగా సదరు మహిళ విజ్ఞప్తిని ఆమోదించిన హైకోర్టు.. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల రద్దు చేసింది.

# కాలువలోకి దూసుకెళ్లిన కారు.. ఒకే ఫ్యామిలీలో ముగ్గురు మృతి



**వరంగల్ జిల్లా :**వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామం వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ఆర్ఎస్పీ కాలువలోకి వేగంగా వచ్చిన కారు దూసుకెళ్లింది. భార్య, భర్త, తమ ఇద్దరు పిల్లలతో వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, భర్త మరణించగా.. మహిళను స్థానికులు కాపాడారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మేచరాజుపల్లికి చెందిన సోమవారపు ప్రవీణ్ (34) తన భార్య కృష్ణవేణి, కుమార్తె చైత్ర సాయి(4), కుమారుడు ఆర్యవర్ధన్ సాయి(5)తో కలిసి హనుమకొండ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ కు గుండెనొప్పి వచ్చింది.ఈ నేపథ్యంలో చికిత్స కోసం తిరిగి వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా.. నొప్పి ఎక్కువైంది. ఈ క్రమంలోనే కారు అదుపుతప్పి ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది.

# రాజు గారి వారసురాలు వచ్చేస్తున్నారా ?



**విశాఖ :**వారసత్వం అన్నది సర్వసాధారణం అయినది. అన్ని రంగాల్లో ఉంది. ప్రతిభ ఉంటే రాణించవచ్చు. ముఖ్యంగా రాజకీయాల్లో వారసత్వం అన్నది చాలా సందర్భాలలో సక్సెస్ అయింది. దాంతో రాజకీయ నేతలు తమ తరువాత వారిని తీసుకుని వస్తున్నారు.విషయానికి వస్తే బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన విష్ణు కుమార్ రాజు గురించి అందరికీ తెలిసిందే. ఆయన రెండు సార్లు ఉత్తరం నుంచి గెలిచారు. స్థానికంగా తనకంటూ పట్టు సాధించారు. జనంతో మమేకం కావడం ద్వారా తనదైన ఓటు బ్యాంక్ ని క్రియేట్ చేసుకున్నారు.ఆయన 2019లో పొత్తులు లేకుండా బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పటికీ ఏపీలో చాలా మందికి రాని ఓట్లను తెచ్చుకున్నారు. దాదాపుగా ఇరవై వేలకు తగ్గకుండా ఓట్లు రాజుకు వచ్చాయా అంటే ఆయనకు స్థానికంగా జనంలో ఉన్న పలుకుబడికి అది నిదర్శనం అని అంటారు.ఇదిలా ఉంటే విష్ణు కుమార్ రాజు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. సీనియర్ నేతగా ఉన్నారు. దాంతో టీడీపీ కూటమిలో తనకు మంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. 2014లో కేవలం నలుగురు ఎమ్మెల్యేలు ఉంటేనే అందులో ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ఈసారి ఎనిమిది మంది గెలిచారు. కనీసం ఇద్దరికి అయినా దక్కాలన్నది రాజు గారి మాటగా ఉంది.కానీ జనసేనకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. నాగబాబుతో కలిపితే నలుగురు అవుతారు. బీజేపీ విషయానికి వస్తే మాత్రం ఒకే మంత్రితో సరిపెట్టారు అన్న అసంతృప్తి చాలా మందిలో ఉంది. ఈ నేపథ్యం ఇలా ఉంటే వచ్చే ఎన్నికల్లో రాజు గారు పోటీ చేస్తారా లేదా అన్నది చర్చగా ఉంది.ఆయనకి పార్టీ మూడు సార్లు చాన్స్ ఇస్తే రెండు సార్లు గెలిచారు. సక్సెస్ ఫుల్ గానే తన పొలిటికల్ కెరీర్ ని కొనసాగించారు. దాంతో 2029 ఎన్నికల్లో ఇదే కూటమితో పొత్తులతో వెళ్తామని మూడు పార్టీలు చెబుతున్నందువల్ల విశాఖ ఉత్తరం సీటు పొత్తులలో భాగంగా బీజేపీకే మళ్ళీ దక్కవచ్చు అని అంటున్నారు.అయితే రాజు గారు పోటీ చేయకపోతే ఎవరు అంటే ఆయన కుమార్తె అని అంటున్నారు. ఆమెకు రాజకీయ ఆసక్తి ఉందని చెబుతున్నారు. తాజాగా విశాఖకు వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వద్దకు తన కుమార్తెని తీసుకుని వెళ్ళి మరీ రాజు పరిచయం చేశారు.దీంతో వారసురాలు రంగ ప్రవేశం చేస్తారా అన్న చర్చ అయితే సాగుతోంది. అదే కనుక జరిగితే బీజేపీ రాజు వారసురాలు రాజకీయ అరంగేట్రానికి ఎంతో దూరం లేదని అంటున్నారు. అయితే ఇది మర్యాదపూర్వకమైన భేటీగా చెబుతున్నా కుమార్తెను వెంటబెట్టుకుని వెళ్ళి మరీ కలవడంతోనే రాజకీయ చర్చ సాగుతోంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో. ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో.

# గోల్డ్ స్మగ్లింగ్ కేసు: రన్యాను కస్టడీలో హింసించారా! మహిళా కమీషన్ ఏమంటోంది?



**కన్నడ :**గోల్డ్ స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావుపై సీబీఐ దర్యాప్తు ప్రకటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. రన్యా రావు అరెస్టు తర్వాత కొన్ని రోజులకే బంగారం అక్రమ రవాణా చేస్తున్న ముఠాలపై సీబీఐ కేసు నమోదు చేసింది. విదేశాల నుండి వివిధ విమానాశ్రయాల ద్వారా భారతదేశానికి బంగారం తీసుకువచ్చే స్మగ్లర్లపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసిందని అధికారులు శనివారం తెలిపారు.బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇటీవల రూ.12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారంతో రన్యా రావును అరెస్టు చేసిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ)తో సీబీఐ సమన్వయంతో పనిచేస్తోంది. అవసరమైన సమాచారాన్ని సేకరించడానికి రెండు సీబీఐ బృందాలు ఇప్పటికే ముంబై, బెంగళూరు విమానాశ్రయాలకు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. మరోవైపు రన్యారావు తాను మానసికంగా ఇబ్బంది పడుతున్నానని, విచారణ క్రమంలో నిదుర పట్టడం లేదని తెలిపారు. అయితే నటి రన్యా రావు నుండి సమాచారం సేకరించడానికి అధికారులు థర్డ్ డిగ్రీ పద్ధతులను ఉపయోగించారా? కళ్ళ కింద గాయాలతో ఉన్న ఫోటోగ్రాఫ్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాక కలిగిన సందేహాలివి. అయితే ఈ ఫోటోగ్రాఫ్ మార్చి 3న బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగారంతో పట్టుబడినప్పుడు అరెస్టు చేయగా.. ఆ తర్వాత పోలీస్ అధికారులు కస్టడీలో శారీరకంగా హింసించి ఉండవచ్చు అనే ఊహాగానాలకు దారితీసింది.శుక్రవారం నాడు, రన్యారావు కళ్ల కింద, ముఖంపై గాయాలతో కనిపించిన ఫోటో వైరల్ అయింది. తాజా సమాచారం మేరకు ప్రత్యేక ఆర్థిక నేరాల విభాగం కోర్టు రణ్యను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ మూడు రోజుల పాటు కస్టడీలోకి తీసుకోవడానికి అనుమతించింది. ప్రముఖ వార్తా ఛానెల్ కథనం ప్రకారం, విమానాశ్రయంలో అరెస్టు చేయడానికి ముందు రన్యారావుకు గాయాలు అయ్యాయని, నటి రన్యా స్వయంగా డిఆర్ఐ అధికారులకు తెలియజేసినట్లు చెబుతున్నారు. ఈ విషయం కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ దృష్టికి తీసుకురాగా.. చైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి నిస్సహాయతను వ్యక్తం చేసారు.మహిళా కమీషన్ నాగలక్ష్మి మాట్లాడుతూ..ఆమె కస్టడీలో శారీరకంగా వేధింపులకు గురైతే అది చాలా ఖండించదగినది. అయితే మాకు అధికారిక ఫిర్యాదు అందకపోతే మేము ఎటువంటి చర్యను తీసుకోలేము. ఆమె కమిషనర్‌కు లేఖ రాయకపోతే లేదా ఈ విషయాన్ని పరిశీలించమని కోరుతూ నాకు లేఖ పంపకపోతే, ఆమెకు సహాయం చేయడానికి, మద్దతు ఇవ్వడానికి, సరైన దర్యాప్తు కోరడానికి అవకాశం లేదు. మేం నివేదికను సమర్పించడానికి మాత్రమే సంబంధిత అధికారులకు లేఖను రాయగలము. అధికారిక ఫిర్యాదు లేకుండా మేము చేయగలిగేది ఏమీ లేదు.. అని నాగలక్ష్మి చౌదరి అన్నారు.మరోవైపు రన్యా రావు ఒక ముఠాతో కలిసి యుఎఇ సహా ఇతర దేశాల నుండి బంగారాన్ని అక్రమంగా రవాణా చేసే పనిలో ఉందని డిఆర్ఐ వాదించింది. కర్ణాటక డిజిపి కె రామచంద్రరావు సవతి కుమార్తె కావడంతో రన్యా సులువుగా బంగారాన్ని అక్రమంగా రవాణా చేయగలిగిందని, తనకు ఇచ్చిన అధికారాలను దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. గత ఏడాది కాలంలో రన్యా 27 సార్లు దుబాయ్‌కు ప్రయాణించినట్లు కూడా కథనాలొచ్చాయి.

# ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి సన్మానం

**మిర్యాలగూడ పట్టణ పోలీసు ఉన్నతాధికారిచే డివిజన్ పరిధిలో గల మహిళా పోలీస్ సిబ్బందికి సన్మాన సత్కారం.**



**మిర్యాలగూడ 08 మార్చి,ఓ న్యూస్ : 9 )**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో గల మహిళా పోలీస్ సిబ్బందికి మిర్యాలగూడ పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పోలీస్ ఉన్నతాధికారి సత్కరించి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి.నాగార్జున, పట్టణ ఒకటవ,రెండవ ఎస్సైలు బి. రాంబాబు,డి.హరీష్ రెడ్డి తోపాటుగా సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# యువనేత శ్రవణ్ ఔదార్యం.

**రంజాన్ పండుగ సందర్భంగా కిట్ల పంపిణీ అభినందనీయం పూర్వ విద్యార్థులంతా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు : హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్.**







**మిర్యాలగూడ 08 మార్చి,( న్యూస్ : 9 )**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని విద్యోదయ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి,బీఆర్ఎస్ యువనేత పేలపోలు శ్రవణ్ కుమార్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ నేతృత్వంలో శనివారం 10 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు.రంజాన్ పండుగ సందర్భంగా జప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువనేత శ్రవణ్ కుమార్ దాతృత్వం అభినందనీయమని కొనియాడారు.కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలను పంపిణీ చేసిన శ్రవణ్ కుమార్ సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులకు సాయం అందించిన శ్రవణ్ సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శించారని కొని యాడారు. తన యొక్క పూర్వ విద్యా ర్థులంతా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు.ముస్లిం సోదరసోద రీమణులంతా భక్తి, శ్రద్ధలతో ఆనందోత్సాహాల నడుమ ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీమణులకు శ్రవణ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిమూద్,జానీపాషా, ఇబ్రహీం తోపాటుగా తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్

**నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ గులాబి నాయకులు**

**తంగళ్ళపల్లి మార్చి 8:**
ప్రొద్దున లేచి ఎవరిని ముంచాలనీ ఆలోచించే మీరా నన్ను విమర్శించే సన్నాసుల, రెండు సార్లు సర్పంచ్ గా గెలిచినా. నీ మోహానికి వార్డు మెంబర్ గానైన గెలువూ. గుండాగిరి చేసే మీ లాంటి చెంచాలకు బయపడేటోళ్ళం కాదు మేం. కేకే మహేందర్ రెడ్డి పెంచి పోషిస్తున్న మీరా నన్ను విమర్శించేది.మేం అధికారంలో ఉన్నపుడు మీలాగా చిల్లర పనులు చేయలేదు. హుందాగా ఉన్నాం. కేటీఆర్ ను విమర్శిస్తే మాటకు మాట అంటం. మరోసారి కేటీఆర్ ను విమర్శిస్తే ఊరుకోం. మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ గులాబి నాయకులు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన గులాబి నేతలు. ఒకటే పార్టీలో ఉన్నట్లు సత్తాపూసల మాటలు మాట్లాడడం సిగ్గుచేటు. నీ లెక్క దబ్బులు తీసుకొని పోటీలో నిబడలే. వార్డు మెంబర్ గా గెలవని నువ్వా నా గురించి మాట్లాడేది. నాపేరు నిమ్స్ లో వెళ్లి అడుగు, మా గ్రామంలో ఎవరికి వైద్య సహాయం కావాలన్నా వాళ్లకు అండగా ఉన్నా. నేను డాక్టర్ల దగ్గర కమిషన్ లు తీసుకుంటానని ఆరోపిస్తవా, నా ఉర్లోకి వచ్చి నిరూపించు వెదవ. ఇసుక ట్రాక్టర్ల దగ్గర పైసలు తీసుకున్నావ్ మర్చినవ. ఇవ్వకపోతే కేసులు పెట్టిస్తనని దాదాగిరి చేసింది నువ్వు. ప్రభుత్వ భూమిలో వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకుంటే, ఆ వ్యక్తి నా వల్లనే చనిపోయాడని అంటావా వెదవ. నేను మాదిగ జాతి బిడ్డను. నువ్వేం కులమో చెప్పాలి. నువ్వు మనిషి వి కాదు. మతీభ్రమించి మాట్లడుతున్న మృగానివి. ఆరోపణలు చేస్తే కేకే మహేందర్ రెడ్డి ఇలాంటి చెంచాగాళ్ళను పెంచి పోషిస్తున్నది ఇందుకేనా. నా గ్రామానికి సేవ చేస్తా. జిల్లాకే నా గ్రామం తలమానికం. నా ప్రజలకు నా గ్రామానికి ఎల్లవేళలా సేవ చేస్తా. నా ఊరు దేవాలయం నా ప్రజలే దేవుళ్ళు, నా గ్రామాన్ని అభివృద్ధి చేసిన, నిలాగా దోచుకొని సంపాదించాలె. బ్రతికున్న రోజులు నా ఉరికి సేవ చేస్తా. ఒకటే పార్టీని నమ్ముకొని ఉన్నం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్టాలిన్ పెద్దన్న పాత్ర.. మమత, బాబు అంగీకరిస్తారా?



**తమిళనాడు** :దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైన పార్లమెంటు నియోజ కవర్గాల పునర్విభజనపై బీజేపీయేతర పక్షాలు ఏకమవ్వాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునివ్వడం ఆసక్తిరే పుతోంది. దక్షిణాది రాష్ట్రాలతోపాటు పశ్చిమబెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లోని ముఖ్య నేతలు కూడా తమతో చేతులు కల పాలని స్టాలిన్ కోరుతుండటం హాట్ టాపిక్ గా మారింది. వయసు రీత్యా స్టాలిన్ కూడా మోస్ట్ సీనియర్ అయినా ఆయన కంటే సీనియర్ నేతలుగా దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఒడిసా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వంటి వారికి స్టాలిన్ లేఖ రాయడమే ఇంట్రస్టింగ్ గా చెబు తున్నారు. వీరిలో చంద్రబాబు తప్ప మిగిలిన వారంతా ప్రస్తుతం బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నవారే..దక్షిణాదితో పాటు జనాభా నియంత్రణ పాటించిన ఒడిసా, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లో పార్లమెంటు సీట్లు తగ్గే అవకాశం ఉందని భయాం దోళనలు వ్యక్తమవుతున్నాయి. కట్టుదిట్టమైన జనాభా నియంత్రణ పాటించి క్రమశిక్షణగా ఉండటమే తమ తప్పా అంటూ ఆయా రాష్ట్రాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. జనాభా ప్రాతిపదికన పార్లమెంటు సీట్ల పునర్విభజన జరిగితే దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ, కేరళ రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెబుతు న్నారు. అదేవిధంగా పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ఇదే పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. పాం ్లమెంటు సీట్లు తగ్గిపోతే తమ రాష్ట్రాల గళం వినిపించే అవ కాశం తగ్గిపోతుందని ఆయా రాష్ట్రాల వాసులు ఆందోళన చెం దుతున్నారు. అయితే పునర్విభజనపై అనవసర ఆందోళనలు వద్దని కేంద్రం చెబుతున్నా, దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం బీజేపీ పెద్దల మాటలను నమ్మడం లేదు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తోపాటు ఆయా రాష్ట్రాల్లోని బీజేపీయేతర పార్టీలు కేంద్రంపై పోరాటానికి పిలుప ్రనిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే చెన్నైలో ఈ నెల 27న 29 పార్టీలతో సమావేశం నిర్వహించాలని తమిళనాడు సీఎం స్టాలిన్ భావిస్తున్నారు. ఈ సమావేశానికి ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆయన ఆహ్వానించారు. ఈ ఏడు రాష్ట్రాల్లోని 29 పార్టీల అధ్యక్షులతోపాటు మాజీ సీఎంలు జగన్, కేసీఆర్, నవీన్ పట్నాయక్ వంటివారిని సమావేశానికి రావాల్సిందిగా స్టాలిన్ ఆహ్వానించడం విశేషంగా చెబుతున్నారు. నియోజ కవర్గాల పునర్విభజన కోసం ఉమ్మడి కార్యాచరణ ప్రకటిద్దామని స్టాలిన్ పిలుపునిస్తున్నా, భిన్న ధ్రువాలైన పార్టీల నేతలను ఈ సమావేశానికి ఆహ్వానించడమే ఆసక్తి రేపుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాలను ప్రభావితం చేయగలిగే స్థితిలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హాజరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీదీ హాజరుకాకపోయినా, ఆమె తరఫున ప్రతినిధులను పంపే అవకాశం ఉందంటున్నారు. కానీ, ఏపీ సీఎం చంద్రబాబు వెళ్లే అవకాశాలు లేవనే చెబుతున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ తో వ్యక్తిగతంగా చంద్రబాబుకు మంచి సంబంధాలు ఉన్నప్పటికీ బీజేపీకి వ్యతిరేకంగా జరిగే సమావేశానికి బాబుతోపాటు ఆయన ప్రతినిధులు వెళ్లే పరిస్థితి లేదనే వాదనే వినిపిస్తోంది.మరోవైపు స్టాలిన్ పిలుపునిచ్చే సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. రేవంత్ తోపాటు తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కూడా బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. అయినప్పటికీ జాతీయ స్థాయిలో ప్రస్తుతం తటస్థ వైఖరి ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్.. తమిళనాడులోని ఇండి కూటమితో వేదిక పంచుకుంటుందా? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఇక వైసీపీ అధినేత జగన్ ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర పార్టీలతో స్నేహ సహకారం కోరుకుంటున్న బీజేపీతో తెగతెంపులు చేసుకునే సాహసం చేస్తారా? అనేది కూడా సందేహాలు రేపుతోంది. మొత్తానికి బీజేపీకి వ్యతిరేకంగా స్టాలిన్ పిలుపునిచ్చిన సమావేశం ఎన్నో అనుమానాలకు.. మరెన్నో సందేహాలకు తెరలేపుతోంది. బీజేపీపై సంఘటితంగా పోరాడే విషయంలో విపక్షాల అనైక్యత బయటపడితే బీజేపీ అనుకున్న పనిని మరింత వేగంగా పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దక్షిణాది రాష్ట్రాల ఉనికి కాపాడుకునే విషయంలో పార్టీలు అన్నీ ఏకమైతేనే పరిస్థితి ఉందంటున్నారు.

# మహిళా దినోత్సవం ఎలా మొదలైంది? ఆ చరిత్ర ఏంటి?

**న్యూయార్క్** :మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తూ.. మనకు అండదండగా ఉంటూ.. మన సక్సెస్ ను తన సక్సెస్ గా భావించే ప్రతీ మహిళా ఈ మహిళా దినోత్సవం రోజు గుర్తు చేసుకోవాల్సిన ముఖ్యురాలు.. ప్రతి ఏడాది మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ప్రత్యేక దినాన్ని పురుషుల సరసన మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందాలని కోరుతూ జరుపుతారు. ఈ రోజును జరుపుకోవడం వెనుక ఒక గొప్ప చరిత్ర ఉంది.- మహిళా దినోత్సవ నేపథ్యంమహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది. 1908లో న్యూయార్క్ నగరంలో 15,000 మంది మహిళలు తమ హక్కుల కోసం ప్రదర్శన నిర్వహించారు. వారు ఓటు హక్కు, మెరుగైన వేతనాలు, పని సమయాల్లో తగ్గింపు కోరుతూ నిరసనకు దిగారు. ఈ సంఘటన చరిత్రలో ఒక మైలురాయి అయింది.ఈ సంఘటన ప్రభావంతో 1909లో అమెరికాలోని సోషలిస్టు పార్టీ ఫిబ్రవరి 28న జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. తర్వాత 1910లో డెన్మార్క్ రాజధాని కోపెన్‌హేగన్‌లో జరిగిన




మహిళల అంతర్జాతీయ సదస్సులో జర్మన్ సోషలిస్ట్ నేత క్లారా జెట్కిన్ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం అనేక దేశాల్లో ఆదరణ పొందింది.- మార్చి 8 ఎందుకు?1917లో రష్యాలో మహిళలు రొటీన్‌గా జరిపిన నిరసన పెద్ద ఉద్యమంగా మారి అది ఫిబ్రవరి చివరి వారంలో జరిగింది. రష్యాలో ఆ సమయంలో జూలియన్ క్యాలెండర్ అమలులో ఉండడంతో ఆ రోజును మార్చి 8గా గుర్తించారు. 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈ తేదీని మహిళా దినోత్సవంగా ప్రకటించింది.- ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవ ప్రాముఖ్యతఈ రోజున వివిధ దేశాల్లో మహిళల సాధికారత, విద్య, ఆరోగ్యం, ఉపాధి, హక్కులు వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. మహిళల దినోత్సవం కోసం ప్రతీ సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్ నిర్ణయించబడుతుంది. ఈ వేడుక ద్వారా సమాజంలో లింగ సమానత్వం, మహిళల హక్కులపై అవగాహన పెంచడం లక్ష్యం.- మహిళా దినోత్సవం ప్రాముఖ్యతలిమహిళలకు సమాన హక్కులను ప్రసాదించేందుకు గుర్తింపులిలింగ వివక్షను తగ్గించే మార్గాలను అన్వేషించడం మహిళల విజయాలను ప్రోత్సహించడం

మహిళల సాధికారత కోసం చర్యలు తీసుకోవడంమహిళా దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, మహిళల హక్కులకు సంబంధించిన ఉద్యమానికి గుర్తుగా నిలుస్తుంది. సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ రోజును గౌరవంగా గుర్తించి, మహిళల సాధికారతకు తోడ్పడాలి.

# ప్రయాణికులకు హెచ్చరిక 2 ముఖ్యమైన రైళ్లను చర్లపల్లికి మార్చిన రైల్వే




**చర్లపల్లి** :హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై తీవ్ర ఒత్తిడి పెరిగిపోతుండటంతో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యామ్నాయంగా మరో రైల్వే టెర్మినల్ గా చర్లపల్లిని తీర్చిదిద్దింది. తొమ్మిది ప్లాట్ ఫామ్స్ తో అతి పెద్ద స్టేషన్ గా మార్చేందుకు రూ.450 కోట్లు ఖర్చుపెట్టింది. ఇటీవలే ప్రారంభమైన చర్లపల్లి టెర్మినల్ నుంచి పలు రైళ్లు నడుస్తుండటంతోపాటు ప్రత్యేక రైళ్లను సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి కాకుండా చర్లపల్లి నుంచి నడుపుతున్నారు. కొన్ని ప్రధానమైన రైళ్లు ఇప్పటికే చర్లపల్లి నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. మరికొన్ని రైళ్లకు ఇక్కడ హాల్టింగ్ సౌకర్యం కూడా ఇచ్చారు.చెన్నై సెంట్రల్ కూడాతాజాగా సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి నడుస్తున్న రెండు కీలకమైన రైళ్లను అధికారులు చర్లపల్లికి మార్చారు. సికింద్రాబాద్ నుంచి గోరఖ్ పూర్ వరకు, గోరఖ్ పూర్ నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే 12589, 12590 రైళ్లను చర్లపల్లికి మార్చారు. ఇకనుంచి ఇవి గోరఖ్ పూర్ - చర్లపల్లి, చర్లపల్లి - గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ గా పేరు మార్చుకున్నాయి.అలాగే హైదరాబాద్ నుంచి చెన్నై సెంట్రల్ కు, చెన్నై సెంట్రల్ నుంచి హైదరాబాద్ కు నడిచే చెన్నై ఎక్స్ ప్రెస్ రైళ్లను కూడా చర్లపల్లికి మార్చారు. 12604, 12603 పేరుతో నడిచే ఈ రైళ్లు ఇకనుంచి చర్లపల్లి - చెన్నై సెంట్రల్, చెన్నై సెంట్రల్ - చర్లపల్లి సూపర్ ఫాస్ట్ పేరుతో నడవనున్నాయి. ఈ నిర్ణయం ఈనెల 12, 13 తేదీల నుంచి అమల్లోకి రానున్నట్లు అధికారులు తెలిపారు.రైలు పక్క ప్లాట్ ఫాంపైనే ఎంఎంటీఎస్ ను ఆపాలిభవిష్యత్తులో మరికొన్ని రైళ్లను చర్లపల్లికి మార్చనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్ పై తీవ్ర ఒత్తిడి పడుతుండటంతో రైళ్లు సమయానికి చేరుకున్నప్పటికీ ప్లాట్ ఫామ్స్ ఖాళీలేకపోవడంతో స్టేషన్ బయటే వాటిని నిలిపివేయాల్సి వస్తోంది. ఒక్కోసారి ఒక్కో రైలుకు గంట సమయం పడుతోంది. దీనిపై ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు చర్లపల్లికి మార్చడంవల్ల ఉపయోగం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఎంఎంటీఎస్ రైళ్లు ఏర్పాటైనప్పటికీ ఎక్కే రైలు పక్కనే ఉండే ప్లాట్ ఫామ్ పైనే దాన్ని ఆపితే ప్రయోజనం ఉంటుందని, అలా కాకుండా ఎక్కడో ఒకటో, రెండో నెంబరు ప్లాట్ ఫామ్స్ లో రైలు ఉంటే ఎంఎంటీఎస్ ను ఎనిమిదో నెంబరు, తొమ్మిదో నెంబరు ప్లాట్ ఫామ్స్ లో ఆపడంవల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, ఎంతో ప్రయాసగూర్చి ఎక్కాల్సిన రైలు దగ్గరకు వెళ్లాల్సి వస్తోందంటూ ప్రయాణికులు వాపోతున్నారు.

# హైదరాబాద్‌లో రన్ ఫర్ యాక్షన్



**హైదరాబాద్** :నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలను తెలియజేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా లోకానికి విషెస్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తోందని అన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసులు ప్రత్యేకంగా 5కె రన్, 2కె రన్ నిర్వహించారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా వద్ద ఏర్పాటైన ఈ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ జెండా ఊపి ప్రారంభించారు. 5,000 మందికి పైగా మహిళలు, విద్యార్థినులు ఇందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడారు. రన్ ఫర్ యాక్షన్ అనే థీమ్‌తో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటోన్నామని అన్నారు. మహిళల భద్రత, మహిళా సాధికారత విషయంలో శరవేగంగా చర్యలను తీసుకోవాల్సి ఉందనేది ఈ థీమ్ ఉద్దేశమని వివరించారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళలకు సమానత్వ హక్కును కల్పించే దిశగా తమ ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటోందని అన్నారు. మహిళల పట్ల వివక్ష లేని సమాజాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో భాగంగా వివిధ నగరాలు, ఇతర దేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన మహిళలందరికీ రక్షణ కల్పిస్తోన్నామని అన్నారు.ఈ క్రమంలో హైదరాబాద్ నగర పోలీసులు ఎంతో కృషి చేస్తోన్నారని మంత్రి సీతక్క ప్రశంసించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నేరాలను అరికట్టగలుగుతున్నారని పేర్కొన్నారు. వారందరూ స్వేచ్ఛగా విధి నిర్వహణల్లో పాల్గొనగలుగుతున్నారని, దీనికి కారణం హైదరాబాద్ నగర పోలీసుల అకుంఠిత దీక్ష, చిత్తశుద్ధే కారణమని అన్నారు.

# తీగల కృష్ణారెడ్డి ఇంట తీవ్ర విషాదం



**హైదరాబాద్**:హైదరాబాద్ మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మనవడు కనిష్క్ రెడ్డి (19) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం రాత్రి గొల్లపల్లి కలాన్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కనిష్క్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు.అటుగా వెళ్తున్నవారు గమనించి కనిష్క్ రెడ్డిని ఆస్పత్రికి తరలించారు. కాగా, మలక్ పేట యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కనిష్క్ రెడ్డి శుక్రవారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. ఎంతో భవిష్యత్ ఉన్న కనిష్క్ రెడ్డి చిన్నతనంలోనే ప్రాణాలు కోల్పోవడంతో అతని కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.తమిళనాడు తిరుత్తణిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృతి చెందారు. మరో 28మంది గాయపడ్డారు. ఆర్?కే పేట్టై నుంచి తిరుత్తణికి వెళ్తున్న బస్సును తిరుత్తణి నుంచి షోఏలింగర్?వైపు వేగంగా వస్తున్న టిప్పర్?ఢీకొనడంతో ఈ ప్రమాద ఘటన జరిగినట్లు అధికారులు వెల్లడించారు.ఈ ప్రమాదంలో గాయపడినవారిని తిరుత్తణి ప్రభుత్వం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రమాదం తర్వాత డ్రైవర్?పారిపోయాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతులను ఎస్ పాండురంగన్ (60), ఎస్ శివానందం (53), కె మహేష్ (40), పి మురళి (38)గా గుర్తించారు.ఈ ప్రమాద ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి రూ. లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఎక్స్?గ్రెషియా ప్రకటించారు.

# అమరావతి పనుల డేట్ వచ్చేసింది నారాయణ కీలక ప్రకటన..!



**అమరావతి** :ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చినా అమరావతి పనుల పునఃప్రారంభం మాత్రం ఇంకా జరగలేదు. ఇదిగో..అదిగో అంటూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శలు వస్తున్న నేపథ్యంలో మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ ఇవాళ కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే ప్రారంభం కావాల్సిన అమరావతి పనుల్ని త్వరలో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి ప్రకటించారు. అలాగే వచ్చే వారం అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతాయన్నారు.ఈ నెల 12 నుంచి 15 మధ్య రాజధాని నిర్మాణం పనులు ప్రారంభం కాబోతున్నట్లు మంత్రి నారాయణ అప్ డేట్ ఇచ్చారు. త్వరలోనే ముహూర్తం ఖరారు అవుతుందన్నారు. మొదటి దశలో 40వేల కోట్లు విలువైన పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. ఆ తర్వాత దశల వారీగా మిగతా పనులు చేపడతామన్నారు. మరోవైపు ప్రజల డబ్బుతో రాజధాని కడుతున్నారంటూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని మరోసారి నారాయణ ఖండించారు.

ప్రజల డబ్బులతో రాజధాని కడతారని ఎవరు చెప్పారని మంత్రి నారాయణ ప్రశ్నించారు. రాజధానిపై మీ స్టాండ్ చెప్పమంటే బొత్స తర్వాత చెప్తాను అంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం లో మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆడారని ఆరోపించారు. ఎన్నికల కోడ్ వలన రాజధాని టెండర్లు అలస్యం అయ్యాయని, మూడేళ్లలో అమరావతి రాజధాని పనులు పూర్తవుతాయని తెలిపారు. ఘోస్ట్ రాజధాని అని వైసీపీ నేతలు పిచ్చి పిచ్చి విమర్శలు చేస్తున్నారని నారాయణ మండిపడ్డారు.

# ఆ ప్రాంతం ప్రమాదకరంగా ఉంది!

**శ్రీశైలం:** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(ఎస్?ఎల్?బీసీ) టన్నెల్?లో గల్లంతైన 8 మంది సిబ్బంది కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ 14 కిలోమీటర్లలో చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ ప్రాంతంలో తవ్వకాలు చేపడితే రెస్క్యూ బృందాలకు సైతం ప్రమాదం పొంచి ఉందని వెల్లడించారు.రెస్క్యూ బృందాలకు ప్రమాదం పొంచి ఉన్నందున రోబోల సాయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ క్రమంలో రెండు మూడు రోజులుగా జరుగుతున్న సహాయక చర్యల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. టన్నెల్?వద్ద ఏర్పాటు చేసిన టీబీఎం నమూనాను మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. కార్మికులను బయటకు తీసుకొచ్చే ప్రణాళికను కల్నల్?పరీక్షిత్?మెహ్రా మంత్రికి వివరించారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మంది ఆచూకీ కనిపెట్టేందుకు కొనసాగుతున్న చర్యలపై సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలోనే సొరంగాల్లో ఈ తరహా క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదన్నారు.ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా సొరంగాల నిర్మాణాలు, సహాయ చర్యల్లో పాల్గొన్న



నిపుణుల సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుని ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో 13.950 కిలోమీటర్ల వరకూ సహాయక బృందాలు వెళ్లగలుగుతున్నాయన్నారు.అయితే, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టడం అత్యంత ప్రమాదకరంగా మారిందని మంత్రి వివరించారు.రెస్క్యూ టీంలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు సహాయక చర్యల్లో రేపటి నుంచి రోబోలను వినియోగించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక, కేరళ నుంచి వచ్చిన జాగిలాలతో అన్వేషిస్తూ సొరంగంలో ఒకే చోట ముగ్గురు ఉన్నట్లుగా కొన్ని ప్రాంతాలు గుర్తించామని తెలిపారు.బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాంకేరళ నుంచి వచ్చిన జాగిలాలతో అన్వేషిస్తే సొరంగంలో ఒకే చోట ముగ్గురు ఉన్నట్లుగా కొన్ని ప్రాంతాలు గుర్తించామని మంత్రి తెలిపారు.

ప్రమాదంలో చిక్కుకుని ఆచూకీ తెలియకుండా పోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. డీవాటరింగ్, డీసిల్టింగ్ కొనసాగుతుందన్నారు. మార్చి 11వ తేదీన సమీక్ష తర్వాత మరో ప్రకటన విడుదల చేస్తామన్నారు.

# బోరుగడ్డ అనిల్ కోసం తీవ్ర గాలింపు హైదరాబాద్ లో సెల్ సిగ్నల్ ?




**అమరావతి:**వైసీపీ సానుభూతిపరుడు, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ కోసం పోలీసులు తీవ్ర గాలింపు చేపట్టారు. తల్లికి అనారోగ్యం ఉందంటూ హైకోర్టులో బెయిల్ తీసుకుని, ఆ తర్వాత దాని పొడిగింపు కోసం ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ సమర్పించి బెయిల్ తీసుకున్న బోరుగడ్డ అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఆయన కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. స్వస్థలం గుంటూరుతో పాటు తెలుగు రాష్ట్రాల్లో బోరుగడ్డ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బోరుగడ్డ అనిల్ కుమార్ బెయిల్ తీసుకుని పారిపోతుంటే ప్రభుత్వం, పోలీసులు, ప్రభుత్వ లాయర్లు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా బోరుగడ్డకు ఫేక్ సర్టిఫికెట్ అని తెలియక హైకోర్టు బెయిల్ పొడిగించేందుకు సిద్ధమైనప్పుడు ప్రభుత్వ లాయర్ దాన్ని చెక్ చేసుకోకుండా అలా ఎలా ఒప్పుకున్నారన్న దానిపై ఇప్పుడు అనుమానాలు మొదలయ్యాయి. దీంతో బోరుగడ్డకు వ్యతిరేకంగా హైకోర్టులో వాదించిన ప్రభుత్వ లాయర్ పై ఇప్పుడు ప్రభుత్వం ఆరా తీస్తోంది. మరోవైపు బోరుగడ్డ అనిల్ కుమార్ ఏపీలో పరారయ్యాక అజాతంలోకి వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఆయన గతంలో తిరిగిన ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టడంతో పాటు ఆయన సెల్ ఫోన్ సిగ్నల్స్ ను ట్రాక్ చేస్తున్నారు. ఇందులో బోరుగడ్డ సెల్ ఫోన్ నంబర్ మార్చి కొత్త నంబర్ తో కుటుంబ సభ్యులతో కాంటాక్ట్ లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే వారు కూడా అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బోరుగడ్డ విదేశాలకు పారిపోకుండా గతంలో జారీ చేసిన లుక్ అవుట్ నోటీసులు పనికొస్తున్నాయి. దీంతో ఎంతో కాలం బోరుగడ్డ తప్పించుకుని తిరిగే అవకాశం లేదని పోలీసులు చెప్తున్నారు.

# ఫాల్కన్ స్కామ్‌లో ఈడీ దూకుడు.. అమర్‌దీప్ చార్టర్డ్ ఫ్లైట్ సీజ్!

**శంషాబాద్ :** ఫాల్కన్ స్కామ్ కేసు దర్యాప్తులో ఈడీ దూకుడు పెంచింది. ఈ క్రమంలోనే దుబాయ్ నుంచి హైదరాబాద్ కు వచ్చిన చార్టర్డ్ ఫ్లైట్ ను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.850 కోట్ల ఫాల్కన్ స్కామ్ తో సంబంధం ఉన్న ఒక ప్రైవేట్ జెట్ ను ఈడీ సీజ్ చేసింది. ఈడీ శుక్రవారం ఈ చర్య చేపట్టింది. 4 గంటల పాటు ఈడీ అధికారులు ఫ్లైట్ ను చుట్టుముట్టి అందులో ఉన్నవారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జనవరి 22న అమర్‌దీప్ కుమార్ దుబాయ్‌కు పారిపోవడానికి ఈ విమానాన్ని ఉపయోగించాడు. దర్యాప్తులో ఈ విమానం అమర్‌దీప్‌కు చెందినది అని వెల్లడైంది. కొన్ని రోజుల క్రితం దుబాయ్ కు ఈ ఫ్లైట్ లో పారిపోయిన నిందితులు తిరిగి ఈ విమానాన్ని హైదరాబాద్ కు పంపారు. అర్ధరాత్రి సమయంలో ఈ విమానం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. పెట్టుబడుల పేరిట రూ.850 కోట్ల ఫాల్కన్ స్కామ్ లో వచ్చిన డబ్బులో రూ. 14 కోట్లతో ఆ కంపెనీ చైర్మన్ అమర్ దీప్ చార్టర్డ్ ఫ్లైట్ ను కొనుగోలు చేసారు. ఇక తాజాగా దుబాయ్



నుంచి హైదరాబాద్ కు ఈ విమానం రాగా.. మెడికల్ ఎమర్జెన్సీ పేరుతో ఫ్లైట్ ను శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఎమర్జెన్సీ ఏమీ లేకపోవడంతో ఎయిర్ పోర్టు అధికారులు ఈడీకీ సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన అది, కారులు చార్టర్డ్ ఫ్లైట్ ను సీజ్ చేశారు. ఫాల్కన్ స్కామ్ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 15న సైబరాబాద్ పోలీసులు ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిలను అరెస్టు చేశారు. ఈ కేసులో ఫాల్కన్ కంపెనీ ఛైర్మన్ అమర్ దీప్ సహా మరికొందరు కీలక వ్యక్తులు పరారీలో ఉన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలని నమ్మించి ఫాల్కన్ కంపెనీ రూ.1700 కోట్లను సేకరించింది. ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ ప్లాట్‌ఫామ్ పేరుతో మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీమ్ ల పేరుతో కోట్లు కొల్లగొట్టింది. ఇందులో రూ.850 కోట్లు డిపాజిటర్లకు తిరిగి చెల్లించగా.. మిగిలిన రూ.850 కోట్లు తిరిగి చెల్లిం చకుండానే ఫాల్కన్ కంపెనీ బోర్డు తిప్పేసింది. ప్రజల నుంచి వచ్చిన డబ్బులతోనే కీలక సూత్రధారి అమర్ దీప్ రూ.14 కోట్లతో ఈ చార్టర్డ్ ఫ్లైట్ కొనుగోలు చేశాడు. సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయగానే ప్రధాన నిందితుడు అమర్ దీప్ తో పాటు 10 మంది దుబాయ్ కు పరారయ్యారు. ఈ క్రమంలో అమర్ దీప్ తో పాటు 15 మందిపై సైబరాబాద్ పోలీసులు లుక్ చేశారు.

# ఏపీలో టెన్త్ పరీక్షలు రాసే వారికి ఆర్టీసీ గుడ్ న్యూస్..!




**అమరావతి:**ఏపీలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. పదో తరగతి పరీక్షల వేళ ట్రాఫిక్ రద్దీ, దూర ప్రాంతాల్లో ఉండే పరీక్ష కేంద్రాల కారణంగా ఎదురయ్యే ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే ందుకు అనుమతించాలని నిర్ణయించింది. తద్వారా వారు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేందుకు వీలు కలుగుతుందని ఆర్టీసీ తెలిపింది. ఈ నెల 17 నుంచి ఏపీలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. నెలాఖరు వరకూ జరిగే ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.49 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరి కోసం ప్రభుత్వం 3450 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటికి చేరుకునేందుకు ఆయా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ వెల్లడించింది. పరీక్షా కేంద్రానికి వెళ్లడంతో పాటు తిరిగి ఇంటికి చేరుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయొచ్చని తెలిపింది. అయితే ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో మాత్రమే ఇలా పదో తరగతి విద్యార్థులను టికెట్ లేకుండా ఉచితంగా ప్రయాణానికి అనుమతిస్తారు. బస్సు ఎక్కాక విద్యార్థులు తమ హాల్ టికెట్ ను కండక్టర్ కు చూపిస్తే సరిపోతుంది. అలాగే తిరుగు ప్రయాణంలోనూ ఇలాగే చేస్తే సరిపోతుంది. ఈ మేరకు విద్యాశాఖతో పాటు ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు చేయబోతున్నారు. ఈ సౌకర్యాన్ని పదో తరగతి విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరా కలకలం..!

**సంగారెడ్డి జిల్లా:** రోజురోజుకు మహిళలు, విద్యార్థినిల పట్ల అఘాయిత్యాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఎన్ని చట్టాలను తీసుకొచ్చినా మహిళలకు రక్షణ లేకుండా పోయింది. దూరప్రాంతాల నుంచి వచ్చి డబ్బులిచ్చి ఆశ్రయం పొందుతున్న హాస్టల్ లో విద్యార్థినులను కూడా దుర్మార్గులు వదలడం లేదు. విద్యార్థినులు ఉంటున్న హాస్టల్ లో సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. హాస్టల్ యజమానే సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేసిన ఈ ఘటన విస్మయానికి గురి చేస్తోంది. సంగారెడ్డి జిల్లా కిష్టారెడ్డిపేట పరిధిలోని మైత్రి విల్లాస్ లోని లేడీస్ హాస్టల్ లో నిర్వాహకుడు స్పై కెమెరా ఏర్పాటు చేశాడు. స్పై కెమెరాకు మెమొరీ కార్డును అటాచ్ చేసి వీడియోలను స్టోర్ చేశాడు. కిష్టారెడ్డి పేట పరిధిలోని మైత్రి విల్లాస్ లో బండారు మహేశ్వర్ అనే వ్యక్తి లక్ష్మీ గర్ల్స్ హాస్టల్ ను నడుపుతున్నాడు. ఆ వసతి గృహంలో 30 మంది అమ్మాయిలు నివాసం ఉంటున్నారు. శుక్రవారం హాస్టల్ లో ఉంటున్న విద్యార్థినులు సీక్రెట్ కెమెరాను గుర్తించారు. అనంతరం ఆ అమ్మాయిలంతా కలిసి వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హాస్టల్ విద్యార్థినుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. గుట్టు చప్పుడు కాకుండా వెళ్లి హాస్టల్ గదులను వెతకగా.. ఈ వ్యవహారం నిజమేనని నిగ్గు తేల్చారు. సీక్రెట్ కెమెరాలోని పలు మెమొరీ కార్డులను పరిశీలించారు. ఈ క్రమంలో హాస్టల్ యజమాని బండారు మహేశ్వర్ ను పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. సీక్రెట్ కెమెరా వ్యవహారం బయటపడడంతో విద్యార్థినులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆ సీక్రెట్ కెమెరాలో తమ ప్రైవేట్ వీడియోలు ఉన్నట్లు బాధితులు వాపోతున్నారు. బండారు మహేశ్వర్ గత నాలుగేళ్లుగా గర్ల్స్ హాస్టల్ నడుపుతున్నాడు. అయితే ఈ వ్యక్తి తన నీచబుద్ధిని బయటపెట్టాడు. గత నాలుగేళ్లుగా ఈ సీక్రెట్ కెమెరా వ్యవహారం



నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు పోలీసులు మూడు సీక్రెట్ కెమెరాలు, చిప్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిని విచారిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి సీక్రెట్ కెమెరా పెట్టాడా.. అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.

# తిరుమల ఘాట్ రోడ్‌లో భయం భయం కెమెరాలో చిక్కిన వైనం

**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. గురువారం నాడు 58,548 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 21,297 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.80 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్ట్‌మెంటల్లో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.

తిరుమల ఘాట్ రోడ్‌లో తాజాగా ఏనుగుల గుంపు కనిపించడం భక్తులను ఆందోళనకు గురి చేస్తోంది. అలిపిరి మార్గంలో చిరుతల సంచారం తగ్గిన పరిస్థితుల్లో ఇప్పుడు ఏనుగులు తిరుగాడుతోండటం కలవర పెడుతోంది. శుక్రవారం రాత్రి ఏడో మైలు ఘాట్‌లో ఏనుగులు కనిపించాయి. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.



తిరుమలకు అతి సమీపంలో ఏనుగులు సంచరిస్తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండు నుంచి మూడు ఏనుగు గుంపులు ఉండొచ్చంటూ అధికారులు అనుమానిస్తోన్నారు. వేసవి ఆరంభమైన నేపథ్యంలో ఆహారం, నీటి కోసం ఇవి జనావాసాలకు సమీపిస్తోన్నాయని అంచనా వేస్తోన్నారు. గతంలో పారువేట మండపం, గోగర్భం రిజర్వాయర్, శ్రీగంధం వనం, కాకులకొండ, అవ్వాచారి కోన సమీపంలో ఏనుగులు సంచరించాయి. ఇప్పుడు ఘాట్ రోడ్డుకు సమీపించడం ఆందోళనకు గురి చేస్తోంది. ఇవి- తిరుమల, ఘాట్ రోడ్లు, కాలి నడక మార్గాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటోన్నారు. అటవీ ప్రాంతం నుంచి జనావాసాల్లోకి ఏనుగులు రాకుండా రెయిలింగ్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందంటూ గతంలో టీటీడీ భావించిన విషయం తెలిసిందే. అయిదు నుంచి ఆరు అడుగుల ఎత్తులో రెండు వరసలతో రెయిలింగ్ ఏర్పాటు చేయడం వల్ల ఏనుగులు తిరుమల జనావాసాల్లోకి రావంటూ అభిప్రాయపడింది. దీనిపై ఎలాంటి కార్యాచరణ అమలు కాలేదు అప్పట్లో.

# తిరుమలలో సేవలు రద్దు

**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 67,127 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 22,910 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.47 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తొమ్మిది కంపార్ట్‌మెంటల్లో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కాగా- ఈ నెల 9 నుండి 13వ తేది వరకు తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు టీటీడీ అధికారులు. ఆదివారం సాయంత్రం 7 గంటలకు



తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతిరోజూ సాయంత్రం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీమలయప్ప స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. తొలిరోజు సాయంత్రం శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధుల ప్రదక్షిణంగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. ఇక శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు. దీనికోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేశారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వామి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్పచుట్టూ జల్లులు పడేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు. అదేవిధంగా, నిఘా, భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. తెప్పోత్సవాలను తమిళంలో తిరుపల్లి ఓడై తిరునాళ్, తెలుగులో 'తెప్ప తిరునాళ్లుగా పిలుస్తారు. సాలకట్ల తెప్పోత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 9, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఉత్సవాలు ముగిసిన తరువాత వాటిని పునరుద్ధరిస్తారు.

# రాజధాని అమరావతి గ్రామాల్లో పండగ కోలాహలం

**అమరావతి:**అమరావతిలోని శ్రీవారి ఆలయంలో ఈ నెల 15వ తేదీన శ్రీనివాస కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించ ంటడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. అ ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు హాజరు కాను న్నారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఆలయ నిర్మాణానికి వెంకట పాలెంలో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2019లో శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆలయాన్ని నిర్మించింది. 2022లో వైభవంగా ప్రారంభించింది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించింది. శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుంది. టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు అమరావతిలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 25,000 మందికి పైగా భక్తులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, చేయాలని అన్నారు.



# వైఎస్ వివేకా కేసు సాక్షి రంగన్న బాడీకి రీపోస్టుమార్టం-రీజన్ ఇదే..!

**అమరావతి:**ఏపీలో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షుల మరణాల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ఇప్పటివరకూ ఈ కేసులో సాక్షులుగా ఉన్న ఆరుగురు చనిపోవడంతో మిగతా వారిలో భయాలు మొదలయ్యాయి. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం సైతం సీరియస్ గా తీసుకుంటోంది. గతంలో పరిటాల రవి హత్య కేసు విషయంలోనూ ఇలాగే జరిగిందంటూ నిన్న కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు మంత్రులకు చెప్పారు. దీంతో పులివెందుల పోలీసులు ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్నారు. వివేకా కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్ మెన్ రంగన్న తాజాగా చనిపోయారు. ఆయన మరణంపై భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో పోలీసులే ఆయన్ను చంపేశారంటూ ప్రచారం మొదలైంది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. అలాగే రంగన్న బాడీకి రీపోస్టు మార్టం నిర్వహిం



చాలంటూ ఆదేశాలు పంపింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఇవాళ డాక్టర్ల సాయంతో రంగన్న మృతదేహానికి రీపోస్టు మార్టం నిర్వహించారు. అంతకు ముందు ఆయన చనిపోగానే అనుమానంతో ఓసారి పోస్టు మార్టం నిర్వహించారు. ఇందులో ఏమీ తేలకపోవడంతో మరోసారి ఇవాళ పోస్టుమార్టం చేశారు. రంగన్న మృతదేహంపై ఏమైనా గాయాలు ఉన్నాయా అన్న అనుమానంతో ఇవాళ పోలీసులు ఇలా రీపోస్టు మార్టం చేయించినట్లు తెలుస్తోంది. శ్వాస సమస్యలతో బాధపడుతూ రంగన్న తాజాగా ఆస్పత్రిలోనే చనిపోయాడు. అయినా ఆయన భార్య మాత్రం అనుమానాలు వ్యక్తం తీస్తున్నారు.

# వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ



**8/3/2025/ నారాయణపేట జిల్లా :**కృష్ణ మండలంలోని గుడేబల్లూరు గ్రామంలో మక్తల్ నియో జకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేతమక్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలం గుడేబల్లూరు గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 120మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి గుడేబల్లూరు చేరుకున్న వారికి శనివారం రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు గౌరవ ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలపడం జరిగింది , కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , కృష్ణమూర్తి , నారాయణ, వెంకటేష్ రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ గూడబల్లూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

**మరిపెడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు**



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఇటీవల నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికలలో, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు,ప్రెస్ క్లబ్ బాధ్యులు నేడు కురవిలోని బాస్కర నిలయంలో, టీ.యు.డబ్ల్యూ.జె (ఐ.జే.యు) జిల్లా అధ్యక్షులు, చిత్తనూరి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, వారిని శాలువాలు,బొకేలతో సత్కరించారు.
అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన ప్రెస్ క్లబ్ బాధ్యులను చిత్తనూరి శ్రీనివాస్ అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ, ప్రజా సమస్యలను బహిర్గతం చేస్తూ, బాధిత ప్రజల పక్షాన నిలుస్తూ, జర్నలిజం గౌరవాన్ని ఇనుమడింపజేసేలా బాధ్యతలు నిర్వర్తించాలని సూచిస్తూ. పలు సూచనలు సలహాలు చేశారు.అనంతరం కురవి లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ గారితో కలిసి ,మరిపెడ ప్రెస్ క్లబ్ బాధ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడా నాగేందర్ మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడ్. శ్రీ కుమార్ , ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్ ,చింత వెంకన్న, బానోత్ ప్రవీణ్, గండ ి.నాగరాజు ప్రధాన కార్యదర్శి మహేందర్ , సహాయ కార్యదర్శి భాష్పంగు వెంకన్న, సిలు వేరు. ఉపేందర్కోశాధికారి డాక్టర్ డి ఎస్ రాజు, నిర్వహణ కార్యదర్శి బోడా శ్రీనివాస్,గౌరవ సభ్యులు అశోక్, షనావాజ్,సోమన్నఈ సి మెంబర్స్ దేవరశెట్టి లక్ష్మీనారాయణ,సత్య శ్రీనివాస్ ,షే క్ యా కూబ్ పాషా, అఫ్జల్ ఖాన్,అలవాల ఉమేష్ మరియు గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాటికాపరి"ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్

**– మహిళా దినోత్సవం సందర్భంగా "ఆడబిడ్డకు" ప్రత్యేక గుర్తింపు**



**భద్రాచలం :**భద్రాచలంలో స్మశానవాటిక పరిధిలో గత కొన్నేళ్లుగా మృతు ్యవాతపడిన అనాధ శవాలకు కాటికాపరిగా విధులు నిర్వహిస్తూ...సమాజంలో ఉక్కుమ హిళగా సామాజిక భాధ్యతతో కూడిన ఈ వృత్తినే తన జీవనగమనంగా భావిస్తూ, ఎంతో మంది అనాధలు, అభాగ్యుల శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ సమాజనికే ఓ మేలుకొలుపులా నారీమణి సాహసాలను ప్రతిబింభించేలా కాటికాపరి వృత్తి నిర్వహిస్తున్న ముత్యాల అరుణ"లి అనే ఆడబిడ్డను నేటి మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ధైర్యాన్ని, అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆత్మీయంగా సన్మానించిన భద్రాచలం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ కుమార్" టౌన్ వైస్ ప్రెసిడెంట్ మణి సన్మానించారు.

# ఘనంగా జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లో అంతర్జాతీయ మహిళా వేడుకలు



భద్రాచలం :భద్రాచలం లోని జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివ నాయక్ భద్రాచలం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యత వివరించారు. అనంతరం మహిళా న్యాయవాదులను, కోర్ట్ లో పని చేస్తున్న మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ ఎం. వి. రమ, సీనియర్ న్యాయవాదులు ఎం. వి. ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, పామరాజు తిరుమలరావు, పేరాల వెంకటేశ్వర్లు, నవీన్, బండారు రమేష్, సతీష్, సంతోష్, ఇసంపల్లి శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు అరుణ శ్రీ, లలిత, విద్యాదరి, నర్మద, తరుణి, మాదవి, కవిత,సౌజన్య, రమాదేవి , సంధ్య, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# సిఐటియు,ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు

**మహాత్మా సావిత్రిభాయి పులే ఆలోచన విధానాలను స్పూర్తిగా తీసుకోవాలి**
**సిఐటియు,ఐద్వా నాయకులు నూతి శైలజా,తోట పద్మ**



**మణుగూరు :**మణుగూరు శ్రామిక భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సిఐటియు,ఐద్వా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముందుగా మహాత్మ సావిత్రిబాయి పూలే,చాకలి ఐలమ్మ,మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సదస్సులో సిఐటియు,ఐద్వా నాయకులు నూతి శైలజా,తోట పద్మ లు మాట్లాడుతూ,నవభారత నిర్మాణంలో మహిళలు విద్యావంతులుగా ఎదగాలని మహాత్మ సావిత్రిబాయి పూలే ఆలోచన విధానాలను స్పూర్తిగా తీసుకొని పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ఎదిగే శక్తిగా మారాలని అనేక విజయాలను సాధించి నవభారత నిర్మాణంలో మహిళలు విద్యావంతులుగా ఎదగాలని వారన్నారు.మహాత్మ సావిత్రిబాయి పూలే ఈ దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఎదిగి బ్రాహ్మణ సమాజాన్ని ఎదిరించి అణగారిన మహిళలకు చదువు నేర్పించి గొప్ప మహాత్మురాలుగా నిలిచిన మహోన్నతమైన శక్తిగా ఎదిగి మనందరికీ స్పూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. మహిళ మాతృమూర్తులు అందులేరు ఇందులేరు అనే సందేహంబు లేదు ఎందెందు వెతికిన అందందు కలరు అన్నట్లుగా మహిళలు నాటు వేసే దగ్గర నుండి నావి నడిపే వరకు ఎయిర్ పోర్టు నుండి ఎవరెస్టు వరకు మహిళలు దూసుకు వెళ్ళుతూ, ఏ రంగంలో చూసిన మహిళలు స్పూర్తిదాయకంగా నిలుస్తున్నా,నేటికి మహిళల మీద దాడులు రోజురోజుకు పెచ్చరిల్లుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కరువైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు మానభంగాలు, అత్యాచారాలు భ్రూణ హత్యలు జరుగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ సంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలను నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు పిట్టల నాగమణి, గిరిజన సంఘం మండల అధ్యక్షురాలు కొంగ్రు గౌరీ, బత్తుల రమాదేవి,జల్లా జయ,కౌశల్య,శ్రీలత కారం నాగేంద్ర, మడకం అరుణ, బోడ నాగలక్ష్మి, నరసమ్మ, సరిత, విజయ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మహిళలను ప్రోత్సహించడం హర్షణీయం

**టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సులోచనరాణి**
**నవ మహిళ సాధికార కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** మహిళలు అని రంగాల్లో రాణిస్తే సమాజం మరింత అభివృద్ధి జరుగుతుందని టేకుల పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సులోచనరాణి అన్నారు. నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నవ మహిళా సాధికార కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సులోచనరాణి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టతను తెలుపుతూ ప్రతీ ఒక్క మహిళా ఒక లక్ష్యంతోముందుకు వెళ్లాలని సూచించారు. నవ మహిళా సాధికారత కోసం చేస్తున్న వివిధ కార్యక్రమాలు టైలరింగ్ గార్మెంట్ మేకింగ్ బ్యూటిషియాన్ డిటిపి ట్యాలీ వంటి ఉచిత శిక్షణతో పాటు స్టైపెండ్ చెల్లించి మహిళలు ఆర్థికంగా ఎదగాడానికి సహాయపడుతుందని తెలిపారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్
సి.ఎస్.ఆర్ ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ నవ సంస్థ చేస్తున్న వివిధ మహిళా సాధికార కార్యక్రమాల గురించి తెలిపారు. తర్వాత బ్యూటీషన్ శిక్షణను పూర్తి చేసుకున్న స్వాతి, హరిత శోభా మాట్లాడుతూ నవ మహిళా సాధికార సంస్థ తమ లాంటి వారికి ఎందరికో ఉచిత శిక్షణ ఇస్తుందని ఈ అవకాశాన్ని అందరూ మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ శిక్షణ అనంతరం తాము సొంతగా బ్యూటీపార్లర్ ఏర్పాటు చేసుకొని దాని ద్వారా ఆదాయం సమాకుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ సులోచనరాణి గార్మెంట్ మేకింగ్ తాటి ఆకులతో బుట్టలు తయారు చేసి నగదును సంపాదికున్నవారి ఆ నగదు ను అందచేయడం తో పాటు టైలరింగ్ బ్యూటిషియాన్ విద్యార్థినులకు సర్టిఫికెట్ ను అందచేశారు. తదుపరి నవ మహిళా సాధికార కేంద్రం టీచర్స్ ని సత్కరించారు. అనంతరం డాక్టర్ బి.సులోచనరాణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.అరుణ, కవిత, స్వరూపరాణి, శిరీష, వివిధ కోర్సులలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

# హైదరాబాదు బయలుదేరిన నిర్మల్ గ్రామీణ అభివృద్ధి శాఖ బృందం



**తేదీ, మార్చి 08, 2025**
**నిర్మల్:**–పట్టణం నుండి హైదరాబాదులో నిర్వహించే మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు వారి సిబ్బందితో కలిసి బయలు దేరారు. ఆ శాఖకు లభించిన అవార్డు అందుకోవడానికి శనివారం గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో కూడిన బృందం నిర్మల్ నుంచి హైదరాబాదుకు బస్సులో బయలుదేరింది. నేడు జరగబోయే కార్యక్రమంలో 'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా హైబిజ్ అవార్డును అందుకోనున్నారు.హైదరాబాద్ వెళ్లిన వారిలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారు, ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు ఉన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్న, ఎంపీ యుపిఎస్, కాచువార్ విద్యార్థులు



**నారాయ ణపేట జిల్లా :**మక్తల్ మండలంలోని ఎంపీ యుపిఎస్ కాచువార్, స్వయం పరిపాల దినోత్సవ సందర్భంగా విద్యార్థు లకు బహుమతులు అందజేసిన ప్రధానోపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో, నిర్మల, అనిత, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థు పాల్గొన్నారు

# మహిళల అభివృద్ధి బిజెపి లక్ష్యం

**బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**
**లాలు తండాలో మహిళ దినోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** మహిళల అభివృద్ధి బిజెపి లక్ష్యం అని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం లాలు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లాలు తండా గ్రామంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ మాలోత్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పాల్గొని మాట్లాడుతూ శక్తి స్వరూపునులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. పురాతన కాలం నుండి నేటి వరకు వివిధ రంగాల్లో మహిళలు పోషించిన కీలక పాత్రలను నొక్కి చెప్పారు. వివిధ వర్గాలకు చెందిన మహిళలకు కేంద్రం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ముస్లిం మహిళలకు బిజెపి న్యాయం చేసిందన్నారు. బేటి బచావో బేటి పడావో వంటి కార్యక్రమాలు కేవలం నినాదాలకు మాత్రమే కాదని మహిళా అభ్యున్నతికి బిజెపి చేపట్టిన కార్యక్రమమని అన్నారు. మోడీ ప్రభుత్వం చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా పెరిగిన ప్రాతినిధ్యం నిర్ధారిస్తుందని ఆయన ప్రశంసించారు. బిజెపిలో అత్యధిక సంఖ్యలో మహిళలు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆధునిక మహిళలు ఈకపై పురుషులపై ఆధారపడి అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో 90 శాతం ఓట్లు మహిళా ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్లు నుండి వచ్చాయని ఇది బిజెపి దార్శనికతపై వారు నమ్మకాన్ని ప్రతిబిస్తోందని వెల్లడించారు. అనంతరం మహిళను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావుల రాము ఏఎన్ఎం బట్టు మంజుల ఆశా వర్కర్లు పద్మ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లేనిదే లోకం లేదు





**ఉట్నూర్ మండలం :**ఈరోజు ఉట్నూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో మహిళ దినోత్సవం సందర్బంగా వివిధ విభాగంలో వృత్తి పరమైన పదవిలో ఉన్న ప్రభుత్వ పరమైన పనుల్లో ఉన్న మహిళా మణులకు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి వాళ్లను అభినం దించారు. ఈ కార్యక్రమం లో మాటా ్లడుతూ. .అమ్మగా అనురాగాన్ని పంచుతూ భార్యగా బాధ్యతలు మోస్తూజి అక్కగా అనునయిస్తూ చెల్లిగా చెలిమి చేస్తూ కుంటుంబ జీవనానికి జీవనరేఖ వలె శక్తినిస్తూ,కాంతి రేఖ వలె వెలుగునిస్తూ మూలస్తంభం వలె భారం వహిస్తూ ప్రేమకు పర్యాయ పదంగా నిలచిన మహిళా మూర్తి మీ ఓర్పుకి, నేర్పుకిశతకోటి వందనాలు అర్పిస్తూ.. .మహిళలంద ొరికిబిఅం తర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి, శివ శంకర్, మాజీ సర్పంచ్, శాంతమ్మ అంగన్వాడీ టీచర్,అనురాధ. ఆశ వర్కర్,మానెమ్మ విబికె, అశోక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు

**డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్**
**కొత్తగూడెం డిపో ఆధ్వర్యంలో ఘనంగా**
**మహిళా దినోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** పురుషులతో సమానంగా మహిళలు అనే రంగాల్లో రాణించడం అభినందనీయమని కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ అన్నారు. శనివారం కొత్తగూడెం డిపో నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యతోనే మహిళ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి మహిళకు చదువు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి మహిళ ప్రస్తుతం ఉన్న రోజులలో మగవారికి పోటీపడి పనిచేస్తున్నారని చెప్పారు. ప్రతి కుటుంబంలో స్త్రీ తప్పనిసరిగా ఉండాలన్నారు. అమ్మగా అక్కగా చెల్లిగా కూతురుగా ప్రతి కుటుంబంలో ఉండాలని పేర్కొన్నారు. తమ డిపో మహిళా కండక్టర్స్ పోటీపడి కష్టపడుతూ పనిచేస్తున్నారని చెప్పారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీలో ప్రయాణించే మహిళలకు మహిళా కండక్టర్స్ ఓపికతో కష్టపడి పనిచేయడం హర్షనీయమని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కండక్టర్స్ కు డిపో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సన్మానించి బహుమతులు ఇవ్వడం జరిగింది. డిపో బెస్ట్ కండక్టర్స్ కు ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆర్టీసీ బస్సులలో రెగ్యులర్ గా ప్రయాణించే మహిళా ప్యాసింజర్స్ గుర్తించి వారికి సన్మానించడం జరిగింది.
ముఖ్యఅతిథిగా ఏన్కూర్ జూనియర్ కాలేజీ లెక్చరర్ విజయలక్ష్మిని పిలిపించి ఘనంగా సన్మానించారు. డిపోలో ఆటలు పోటీలలో పాల్గొనేటట్టు చేసి పీఈటీగా వ్యవహరించిన ఇసనపల్లి శామ్యూల్ గెలుపొందిన వారికి మొదటి రెండవ ప్లేస్ లను నిర్ణయించారు. అదేవిధంగా టీ.జీ.ఎస్ ఆర్టీసీ ఫ్యూయల్ అవుట్లెట్ కొత్తగూడెం నందు మహిళ ఎఫ్ ఎస్ ఎంలను ఘనంగా సన్మానించి బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు శివరామకృష్ణ బాలు టి.శ్రీనివాసరావులు పిఎన్ ప్రసాద్ వి.సరస్వతి ట్రాఫిక్ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం.సందర్భంగా

**మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవిందర్**
**సతీమణి నిర్మల ని శాలువా కప్పి సన్మానించారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం**



**పాలకుర్తి :**జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆద్వర్యంలో మహిళలకు సన్మానం. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవిందర్ స్థానిక జెడ్పీ స్కూల్ హెచ్ఎం శోభారాణి, కానిస్టేబుల్ అశ్విని, ఎస్సై లింగారెడ్డి సతీమణి నిర్మల ని శాలువా కప్పి సన్మానించారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సమాజంలో మహిళల ప్రాతినిధ్యాన్ని వివరించారు. సమాజంలో మహిళలు గౌరవించబడినప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని చెప్పారు. మూఢ నమ్మకాలు నిర్మూలనకు మహిళల పాత్ర కీలకమని అన్నారు. సావిత్రి భాయి పూలే ఆదర్శంగా ముందుకెళ్లాలని వివరించారు.

# పోలీసు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలి. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట్ జిల్లా :**జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఈరోజు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో జిల్లా పరిధిలోని పెట్రోల్ కార్, బ్లూ కోట్స్ వాహ నాలను, పోలీసు వాహనాలను పరిశీలించారు. వాహ నాల మెయింటెనెన్స్ గురించి అడిగి తెలుసుకొని వాహనాలు ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని పోలీస్ వాహనాలను ఏప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో బ్లూ కోట్స్ సిబ్బంది సేవలు ఎంతో కీలోకం అని డయల్ 100 వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు ఏలాంటి రిపేరు ఉన్న వెంటనే చేయించాలని ఆఫీస్ సిబంధికి సూచించారు. అలాగే ప్రతిరోజు వాహ నాలను వాటర్ సర్వీసింగ్ చేస్తూ శుభ్రపరుస్తూ సమయానుకూలంగా ఆయిల్ సర్వీసింగ్ చేయించాలని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలని వాటికి జిపిఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయానుకూలంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయా లేవా అని చెక్ చేయాలని సూచించారు. పోలీస్ వాహన డ్రైవర్లకు వర్క్ షాప్ నిర్వహిస్తూ డ్రైవింగ్ పై సైన్ బోర్డ్స్ పై, వాటి మేకనిజం పై అవగాహన కల్పించాలని డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని, డ్యూటీ లో ఉన్న డ్రైవర్ నీట్ టర్నోట్ కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య నరసింహ, శివ శంకర్, ఎస్ఐ లు పోలీసు వాహన డ్రైవర్లు మొదలగువారు పాల్గొన్నారు.

# గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీనాక్షికి ఘన సన్మానం



**షాద్ నగర్ మార్చ్08:** అనంతపూర్, మార్చ్, 08: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఫస్ట్ రోడ్డు కోదండ రామాలయం ఎక్స్ రోడ్ శివాలయం ప్రాంగణంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా వైద్యరంగంలో గత 5 సంవత్సరాలుగా 43వ, డివిజన్లోని 63వ సచివాలయంలోఉత్తమ సేవలందిస్తున్న శ్రీమతి మీనాక్షిని ఘనంగా సన్మానించిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ... దేశ పురోగతికి తోడ్పడుతున్నారని, మహిళలేని సమాజాన్ని ఊహించుకోలేమని, మహిళలు సృష్టికర్తలని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శ్రీమతి మీనాక్షి వెంకటేష్ మాట్లాడుతూ... గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ వారు మహిళల సేవలను గుర్తించి మాకు ఈ సత్కారం చేయటం చాలా గొప్ప విషయమని స్త్రీని గౌరవిస్తే తమను తాము గౌరవించుకున్నట్లేనని, స్త్రీల సంరక్షణకు మరియు సంక్షేమానికి ప్రభుత్వ రంగ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరుతూ.. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ నిర్వాహకులు పుర ప్రముఖులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**:-తొర్రూరు** :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ మై భారత్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ గా సేవలందిస్తున్న బానోత్ జ్యోతి ని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సంద ర్భంగా నవయుగ విజన్ యువత అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ మాట్లాడుతూ సమాజంలో మహిళల సేవలు మరువలేని వన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీఎస్ పాఠశాలలో మహిళా ఉద్యోగులకు సన్మానం




**:-తొర్రూరు :**మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులు,స్కావాంజర్, వంట వర్కర్లను పాఠశాల ఉపాధ్యాయులు టి.రాయిలు, ఎస్.కె. దర్గా హుస్సేన్ లు శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాలు ఎం. శారదా దేవి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు మిగతా మహిళాలను సన్మానం చేయడం మహిళాల పట్ల ఉపాధ్యాయులకు వున్న గౌరవం, మర్యాద లకు నిదర్శనం అన్నారు.

సన్మానం పొందిన మహిళా ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. హైమావతి, హెచ్. విమలాదేవి, రేణుక, మౌనిక, మమత, పల్లవి, మహిళా స్కావాంజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్

**యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**





**-మరిపెడ :**డోర్నకల్ నియోజకవర్గ వ్యాపితంగా వివిధ మండలాల్లో హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఇవ్వలేదు గత పాలకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అని యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ వివరించారు అనంతరం యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలు సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో వచ్చిన విద్యార్థుల సమస్యలను యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అందజేయడం జరిగింది ఎమ్మెల్యే రామచంద్రనాయక్ స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేసి పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది ప్రత్యేకంగా ఎమ్మెల్యే నిధి నుండి వారు నిధులు విడుదల చేశారు మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నా మీద ఉన్న నమ్మకంతో విద్యార్థుల కు కావలసిన మైనర్ రిపైర్స్ పనులు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులకు మా ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు అన్నారు వీరబాబు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ఇది ప్రజలు కోరుకునే పాలన మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రజలతో పాటు విద్యార్థులను పై ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక సమస్యల పైన వారు చేస్తున్న కృషికి యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అభినందిస్తుందని వీరబాబు అన్నారు ఎప్పటికీ ఇలాగే విద్యార్థుల సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృషి చేయాలని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నామని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ టౌన్ నాయకులు సోహెల్ ప్రణయ్ శ్రీకాంత్ గోపి తదితరులు పాల్గొన్నారు

# అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం అజ్ఞాత వ్యక్తులు ఫిర్యాదు చేయడం సరైనది కాదు

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి**



**తొర్రూర్ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల పై వాట్సాప్ గ్రూప్ లలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ కు ఫిర్యాదు చేసినట్లు అసత్యపు ఆరోపణలు చేయడం సరైనది కాదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నా యకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేయడంలో ఎలాంటి పారదర్శకత లేదని న ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరు గాని మండలం పేరు గాని చేర్చకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు దమ్ముంటే పేరుతో పాటు బహిర్గతంగా ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు. నియోజవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం వారి నైతికతకే వదిలి వేస్తున్నామని, లేనియెడల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ప్రతిపక్ష నాయకులను ఊర్లల్లో తిరగకుండా చేస్తారని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలు ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మే స్థితిలో లేరని ఇది తెలుసుకోవడం మంచిదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని ,ఝాన్సీ రెడ్డిల సత్తా ఏమిటో చూపిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులు గాని, ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీళ్లు గానీ అంతా వారి కృషియేనని ప్రతిపక్ష పార్టీలు తమ పేరు కోసం సోషల్ మీడియా ద్వారా,మేమే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. పనిచేసేవారు బయటికి చెప్పుకోరని కేవలం అభివృద్ధి అంటే ఏంటో ప్రజలకు చేసి చూపిస్తారని,ప్రభుత్వము వచ్చి 14 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ఝాన్సీ రెడ్డిలకు దక్కుతుందన్నారు. అమెరికాలో వారి సొంత వ్యాపారాలను,ఆర్థిక వ్యవస్థను వదిలేసి వారు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో వచ్చారే తప్ప భూములను కబ్జా చేయడానికి రాలేదని, ఇలాంటి తప్పుడు రాతలతో వరిగేది ఏమీ లేదని తెలుసుకోవడం మంచిదని హితువు పలికారు. కొన్ని చానళ్లు తమ రేటింగ్ కోసం లేనిపోని అబద్ధపు ప్రచారలు చేస్తూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ లో ఏదో జరుగుతుందని వార్తలు ప్రచురించుకోవడం సర్దుబాటు అయిందని మళ్లీ వాళ్లే వార్తలు రాయించుకోవడం ఎంతవరకు సమంజసమని,ఇది ప్రజలందరికీ తెలుసని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన సొంత ఖర్చులతో కృషి చేస్తుంటే అలాంటి వారిపై అసత్యపు కథనాలను ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైంది కాదని, తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న నిజాన్ని ప్రజలకు తెలియజేయాలని రాజకీయంగా ఎదగలేని కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ నాయకత్వాన్ని కించపరచాలని చూస్తే ఊరుకునే పరిస్థితే లేదని మహిళల నాయకత్వాన్ని అణిచివే యాలని చేసే ఈ కుట్రలను ప్రతి ఒక్కరూ పూర్తిగా ఖండించాలని, నియోజకవర్గంలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వారిపై విమర్శిస్తే సహించమని హెచ్చరించారు.

# బీసీ సేన ఆధ్వర్యంలో షాద్నగర్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**బీసీ సేన ఆధ్వర్యంలో మహిళల సన్మాన కార్యక్రమం,**
**మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ**
**మహిళా శక్తే భారత భవిష్యత్! గౌరవించుదాం**
**సాధికారత పెంపొందించుదాం**



**షాద్ నగర్ మార్చ్08:**బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ గారి ఆదేశాల మేరకు, షాద్నగర్ అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి గారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలను ఘనంగా సన్మానించడంతో పాటు, మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ చేసి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ గారు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కేశంపేట మండలం మాజీ జెడ్పీటీసీ తాంద్ర విశాల రెడ్డి గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ గారు తదితర ప్రముఖులు హాజరై, మహిళా సాధికారత, సమాజంలో మహిళల పాత్రపై ఉద్దేశపూర్వకంగా ప్రసంగించారు. సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర అమోఘమని, వారిని అన్ని రంగాల్లో ముందుకు తేవాలని కోరారు. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం బీసీ సేన పూర్తి మద్దతునిస్తుందని స్పష్టం చేశారు. నగర పరిశుభ్రత, ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా కార్మికులను సన్మానించడం, వారికి మద్దతుగా నిలవడం బీసీ సేన ధ్యేయమని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు అందించేందుకు బీసీ సేన కృషి చేస్తుందని, తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన, సామాజిక గౌరవం పెరుగుతుందని చెప్పారు. మహిళా సంక్షేమం, బాలికల భద్రత, ఉద్యోగ అవకాశాలపై మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. అతిథుల ప్రసంగాలు సమాజానికి బలమైన సందేశంఈ కార్యక్రమంలో హాజరైన నాయకులు, మహిళా నేతలు మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కేవలం నినాదాలు కాదు, నిజమైన సాధికారత కోసం చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. బీసీ సేన మహిళా విభాగం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని, మహిళా సాధికారత కోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు"మహిళా శక్తి వెలుగులు నింపిన వేడుక!"ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బాస వరలక్ష్మి గారి నాయకత్వాన్ని అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. బీసీ సేన, మహిళా విభాగం, కార్యకర్తలు అందరూ ఏకమై ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడాన్ని హర్షించార. "మహిళా సాధికారత మాటల్లో కాదుకార్యాల్లో చూపుదాం!"సమాజం అభివృద్ధి చెందాలంటే, మహిళలకు గౌరవం పెరగాలి!" బీసీ సేన తరపున, దేశంలోని ప్రతి మహిళా శక్తికి మనఃపూర్వక వందనం! ఈ కార్యక్రమంలో బీసీ సేన షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప అసెంబ్లీ కోశాధికారి అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు మాస వరలక్ష్మి ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి సౌజన్య ఉపాధ్యక్షురాలు చాకలి ఉమా ప్రచార కార్యదర్శి చెరుకు మమత చందూలాల్ గారు షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్ షాద్నగర్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి. ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ కన్వీనర్ పసుపుల సత్యం షాద్నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి చెన బాల్రాజ్ నరేందర్ శివ బాస రాజేందర్ పాలాభి అంజనేయులు భువనగిరి భాస్కర్. తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పై అజ్ఞాత ఫిర్యాదులు అవివేకం

## ఎమ్మెల్యేను అభాసుపాలు చేస్తే ఊరుకోం



**తొర్రూరు :**పాలకుర్తి నియోజకవర్గాన్ని అంకితభావంతో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే పై అజ్ఞాత ఫిర్యాదులు అవివేకమని కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి, మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు విమర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు వైరల్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపిన్న వయసులో శాసన సభ్యురాలిగా గెలుపొంది ఊహించని రీతిలో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై అజ్ఞాత వ్యక్తుల ఫిర్యాదులను ఖండిస్తున్నామన్నారు. అజ్ఞాత ఫిర్యాదులతో ఎమ్మెల్యే ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని తెలిపారు. దీని వెనక పలు శక్తుల కుట్రలు దాగి ఉన్నాయని గ్రహించనంత అవివేకులు ఎవరూ లేరన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ క్యాడర్ లో అయోమయం సృష్టించేందుకు పలు శక్తులు చేస్తున్న పన్నాగాలు గమనిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఐదు శాతమైనా వ్యతిరేకత ఉన్నట్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. నిరూపి ంచకపోతే ఆ అజ్ఞాత వ్యక్తులకు ప్రజలే తగు సమయంలో బుద్ధి చెప్తార న్నారు. అధికారం కోల్పోయిన గులాబీ నాయకులు మతిభ్రమించి మాట్లా డుతున్నారని, తాము స్థానిక సంస్థల్లో గెలవబోతున్నామని భ్రమల్లో ఉన్నారన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పప్పులు ఉడకవ న్నారు. ప్రతిపక్ష పార్టీ హుందాగా వ్యవహరించాలని, దిగజారుడు రాజకీ యాలు మానుకోవాలని సూచించారు. ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టినా గులాబీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు. అజ్ఞాత ఫిర్యాదులతో ప్రజల్లో అయోమయం సృష్టిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎస్సారెస్పీ కెనాల్లో పడిన కారు బాలుడి మృతి, తండ్రి కూతురు గల్లంతు

**కాలువ నుంచి భార్యను కాపాడిన స్థానికులు**
**వరంగల్ జిల్లా తీగరాజుపల్లి వద్ద ఘోర ప్రమాదం**
**గల్లంతైన తండ్రి, కూతురు కోసం గాలింపు**



**-వరంగల్ :**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ (30)తోపాటు ఆయన కూతురు ఎస్సారెస్పీ కెనాల్లో పడి గల్లంతయ్యారు. ఈ దుర్ఘటనలో ప్రవీణ్ కొడుకు చిన్నారి సాయివర్ధన్ (2) మృతి చెందగా భార్య ను స్థానికులు కాపాడారు. వరంగల్లో నివాసం ఉంటున్న ప్రవీణ్ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి వరంగల్ నుంచి కారులో స్వగ్రామానికి వెళు న్నారు. ఈక్రమంలోనే సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్లో వీరు ప్రయాణిస్తున్న కారు పడిపోయింది. దీంతో ప్రవీణ్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు నీటిలో మునిగిపోయారు. గమనించిన స్థానికులు తాడు సాయంతో భార్య కృష్ణవేణిని కాపాడారు. అప్పటికే బాలుడు సాయివర్ధన్ మరణించాడు. ప్రవీణ్, ఆయన కూతురు చైత్ర సాయి (4) కారు సహా నీటిలో గల్లంతయ్యారు. డ్రైవింగ్ సమయంలో ప్రవీణ్ కు చెస్ట్ పెయిన్ రావడంతో కారు ప్రమాదవశాత్తు కెనాల్ లో పడిపోయినట్లు తెలుస్తుంది. పోలీసులు గల్లంతయిన తండ్రీ కూతురు కోసం గాలిస్తున్నట్లు సమాచారం. సోమారపు ప్రవీణ్ ఎస్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ అని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వివిధ రాజకీయ పార్టీల నేతలు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# అతి చిన్న వయసులో పేదలకు సేవ చేస్తూ మంచి పేరు సంపాదించుకున్న

**దద్దరిల్లినా పుట్టినరోజు వేడుకలు**



**అనంతపురం :** రాయదుర్గంలోని జిల్లాలో దగాడ్స్ ఫర్ సేవా ట్రస్ట్ సంస్థను స్థాపించి అనేక మందికి ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో వేల సేవా కార్యక్రమాలు చేస్తూ యువతను ముందుకు తీసుకెళ్తున్న ప్రేమ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. తదనంతరం ముఖ్య అతిగా పాల్గొన్న పాటిల్అజయ్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసు లోనే ఇంతమంది అభిమానం సంపాది ంచుకోవడం అనేది చాలా గొప్ప విషయం ఇలానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు ఒక ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రేమ మాట్లాడుతూ మీరు నాపై చూపిన ప్రేమ అభిమానం ఎన్నటికీ ఇలానే ఉండాలని కోరుకుంటూ రాబోయే రోజుల్లో మా సంస్థ తరపున మరెన్నో కార్యక్రమాలు చేసి జిల్లా వారిగా ట్రస్టును నియమించి అందరికీ అండగా ఉంటామని తెలియజేశారు. మీ కార్యక్రమంలో భారీ ఎత్తుగా అభిమానులు ,అన్నలు,తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలే సృష్టికి మూలం

**మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్**
**ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**స్త్రీలే సృష్టికి మూలమని స్త్రీలు లేనిదే మానవజాతికి మనుగడ లేదని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డులోని సుభాష్ చంద్రబోస్ నగర లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో శనివారం మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ సహనానికి త్యాగానికి మారుపేరు మహిళా అని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న వారికి దక్కాల్సి గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళల గౌరవ మర్యాదలు వాళ్ళ చేతుల్లోనే ఉందని ప్రతి తల్లి తన పిల్లలకు చిన్నప్పటి నుండే స్త్రీలను గౌరవించడం నేర్పాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమాజంలో స్త్రీల స్థాయి వారిని ఎలా గౌరవంగా చూడాలో తెలియజేస్తూ చేసిన ప్రసంగాలు నృత్య గాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా నీలా నుస్రత్ సరస్వతీ విజయం లక్ష్మీ రూపారాణి జేఫీషా లతీఫా అనితా ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా సెక్రటరీగా ప్రేమ్ ఎన్నికయ్యారు అనంతపూర్ జిల్లా సెక్రెటరీ





**అనంతపూర్ :**అనంతపూర్ జిల్లా రాయదుర్గం మండలంలో భారత్ (భారతీయ) మానవ హక్కుల మండలి ఐ. హెచ్.ఆర్.సి అనంతపూర్ జిల్లా సెక్రెటరీ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా మాట్లా డుతూ మానవ హక్కుల సంఘం తరఫున పోరాడుతానని ఈ సందర్భంగా తెలుపుతున్నాను మరియు అవినీతి అన్యాయాన్ని అరికట్టాలని తెలియజేస్తున్నాను.భారత్ ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ లో నాకు సభ్యత్వం కల్పించి, జిల్లా సెక్రటరీగా నాకు అవకాశం ఇచ్చిన గౌరవనీయులు నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ డాక్టర్ ఎం పవన్ కళ్యాణ్ అలాగే గౌరవనీయ అడ్వొకేట్ శ్రీ వినోద్ కుమార్ జాబి అన్న కృతజ్ఞతలు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని మరింత ముందుకు తీసుకొచ్చి సమాజ శ్రేయస్సు కోసం సమాజ సేవ కోసం ముందు ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.ఆపదలో ఉన్న నిరుపేదల గొంతుగా నిలిచి ప్రశ్నించే హక్కుగా దీనిని భావిస్తున్నాను.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆట పోటీలు




**మద్దూరు, (ఫిబ్రవరి 8) :** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంతోపాటు పెదిరిపహాడ్, నాగిరెడ్డిపల్లి, వీరారం గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని వాసవి మాత దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ఆట పోటీలు నిర్వహించారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ ఈడిగి బసమ్మ(94)ను సన్మానించారు. పెదిరిపహాడ్ గ్రామంలో పంచాయితీ కార్యదర్శి బాలప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో మహిళా సాధికారిత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అలాగే గుండుమల్ మండలం వీరారం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు హాజ రవ్వగా ఎంపీవో రామన్న , పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ ఇతర గ్రామ పెద్దలు అందరూ పాల్గొని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో లలిత, మల్లమ్మ, వివోఏలు,ఆశ వర్కర్లు, పంచాయతీ కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా అకుతోట సతీష్ పలు కుటుంబాలను పరామర్శించిన సతీష్



**:-నెల్లికుదురు :**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మదన్ తుర్తి గ్రామంలో ఇటీవలి కాలంలో తొడుసు సయమ్మ,పర్వత సుదర్శనం అకాల మరణం చెందారు.విరి ఇద్దరు మరణించిన విషయాన్ని తెలుసుకున్న ఆకుతోట సతీష్ వారి స్వగ్రామం అయిన మదన్ తుర్తికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి హార్దిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆ కుటుంబాలకు అండగా ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొర్రూరు మార్కెట్ తొలి వైస్ చైర్మన్ జిలకర యాలద్రి,కొప్పు శ్రీను, పయ్యావుల భిక్షం,రావుల సతీష్, వెన్నెం క్రాంతి రెడ్డి,లింగమూర్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ మహిళ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఆశా కార్మికులకు చీరలు బహుకరణ**
**ముఖ్య అతిథులుగా పాల్గొన్న డీఎంఎచ్ఓ డాక్టర్ విజయ లక్ష్మి, ప్రముఖ సామాజిక , పౌల్ట్రీ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకట్రావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, హెల్త్ ఏడ్యూకేటర్ శ్రీనివాసులు**



**,షాద్ నగర్ మార్చ్08:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న డీఎంఎచ్ఓ డాక్టర్ విజయ లక్ష్మి, ప్రముఖ సామాజిక , పౌల్ట్రీ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకట్రావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, హెల్త్ ఏడ్యూకేటర్ శ్రీనివాసులు, డాక్టర్లు శ్వేత, ప్రవీణ,స్వప్న లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కమ్మ మహిళ సేవా సమితి సభ్యురాలు అంజలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ... సుమారు 800 వందల సంవత్సరాల క్రితమే రాణి రుద్రమ దేవి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన వీర నారి అని, మన దేశం ఏ దేశాన్నో చూసి నేర్చుకునే అవసరం లేదన్నారు. మన భారత్ ను చూసి అన్ని దేశాలు నేర్చుకోవాలని ఆతరువాత 1975 లో ఐక్యరాజ్య సమితి మార్చి 08 ను ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ప్రకటిస్తే మనం చేసుకుంటున్నాము కానీ 1200 సంవత్సరంలోనే రాణి రుద్రమ దేవి పోరాడిన గడ్డ మనదన్నారు.. ఏమైనా నేడు మహిళలు వారి కళ్ల మీద నిలబడి పురుషులతో సమానంగా ముందుకు పోవాలని కోరారు.. కొవిడ్ సమయంలో ఆశాలు ఎంతో శ్రమ పడ్డారని ఈ రోజు కమ్మ మహిళా సేవా సమితి వాళ్ళు మా ఆశాలను సన్మానించి చీరలు బహులరించటం ఆనందదాయకం ఆని కొనియాడారు...సమాజ సేవ కోసమే మా ఈ సంఘాలుపాతూరి వెంకట్రావు మాట్లాడుతూ.. మేము సమాజ సేవ కోసమే మా ఈ సంఘాలను ఏర్పాటు చేసుకొని అన్నీ వర్గాలకు చేతనైన సహాయం చేతున్నామని, గత సంవత్సరం కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు చీరలు భౌకరించి, నేడు ఆశాలకు భౌకరించటం అంటే శ్రామిక మహిళలను గౌరవించుకుని వారి గొప్ప తన్నాని చాటుకున్నారని అన్నారు.. ఏమైనా సమాజంలో తక్కువ వేతనాలతో ఎక్కువ సేవా చేస్తున్న అశాలను అభినందించారు... వారి సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవాలని కోరారు.అనంతరం కార్మిక నేత పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ.. 1907 లో న్యూ యార్క్ లో తమ హక్కులకోసం, పని గంటలు, ఓటు హక్కు కోసం మహిళల పోరాటం , ఆ తరువాత 1917 రష్యాలో, యూరప్ లలో పోరాటాల ఫలితంగా హక్కులు సాధించారని, 1975 లో ఐక్యరాజ్య సమితి మార్చి 08 నీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నీ ప్రకటించారని అన్నారు. కానీ తెలంగాణాలో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి అయిలమ్మ, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం లాంటి ఎంతోమంది సాయుధపోరాటం చేశారని వారి స్ఫూర్తి తో మహిళలు హక్కులకోసం పోరాడాలని పిలుపునిచ్చారు... స్వతంత్ర పోరాటంలో ఝాన్సి లక్ష్మి బాయి, సావిత్రి భాయి పూలే, అనిబిసెంట్, మాతంగిని హజ్రా, కమలాదేవి, సరోజినీ నాయుడు , ఉషా మెహతా, దుర్గాబాయి దేశ్ముఖ్, కస్తూర్బా గాంధీ లాంటి ఎంతో మంది పోరాడిన ఈ నెల ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య విషయంలో ఆశాల పాత్ర కీలకమని, వారి వేతనాలు మాత్రం గొర్రె తొక భేత్తాడు లా ప్రభుత్వాలు వారిని భానుసల్లా వెట్టి చాకిరి చేయించు కుంటున్నాయని అన్నారు.. ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు..అనంతరం మిఠాయిలు పంచుకుని, అతిథులను అశాలని సత్కరించుకుని, అశాలకు చీరలను బహుకరించారు..ఈ కార్యక్రమంలో కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు పాతూరి హైమావతి, పినపాక మంగా దేవి, పాతూరి ఇంద్రాదేవీ, నువ్వుల రమాదేవి, అంజలి , పాతూరి అనురాధ, స్వప్న, హెల్త్ ఎద్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్వేతా, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ స్వప్న, కమ్మ సేవా సమితి నాయకులు జొన్నల గడ్డ శ్రీను, శేషు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు కంకణ బద్దులు కావాలి విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నరసింహమూర్తి



**నారాయణపేట్ జిల్లా :**-విహెచ్ పీ నారాయణపేట జిల్లా, పట్టణ కమిటీ ఎన్నికహిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని.ప్రాంత విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నరసింహమూర్తి, ప్రాంత ఉపాధ్యక్షులు జగదీశ్వర్లు అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నారాయణపేట జిల్లా, పట్టణ విశ్వహిందూ పరిషత్ పూర్తిస్థాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వహిందూ పరిషత్ నారాయణపేట నూతన జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కన్న శివకుమార్, విభాగ కార్యదర్శిగా నరేందర్ , విభాగ్ సహ కార్యదర్శిగా లక్ష్మీనారాయణ లను అలాగే పట్టణ అధ్యక్షులుగా మురళీబట్టడ్, ప్రధాన కార్యదర్శి కడుదాస్ ప్రవీణ్, బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులుగా వడ్ల శ్రావణ్, సహ ప్రయోజక్ గా భీమేష్ నాతోపాటు మరి కొంతమంది సభ్యులతో జిల్లా పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు. గో సంరక్షణ కోసం పాటుపడాలని.... హిందువులపై దాడులకు పాల్పడే సంఘవిద్రోహులను పారద్రోలేలా నూతనంగా ఎన్నికైన వారు నారాయణపేట జిల్లాలో హిందూ జాగృతికి, హిందూ ధార్మిక కార్యక్రమాల అభ్యున్నతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దుర్గవాణి మాతృమండలి సభ్యులు పవిత్ర, లలిత, భాస్కర్, వందన, వైష్ణవి లతోపాటు నారాయణపేట జిల్లా పరిధిలోని ఆయా మండలాల, గ్రామాల విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళలపై ఉన్నటువంటి చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఐద్వ కురవి మండల కార్యదర్శి గంధసిరి పద్మ**



**-కురవి :** ఐద్వ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం కురవి మండల కేంద్రంలోని గుడి సెంటర్లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి పద్మ మాట్లాడుతూ.. ప్రపంచ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు.. స్త్రీ లేనిదే జననము లేదు స్త్రీ లేనిదే గమనం లేదు స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు స్త్రీ లేనిది అసలు సృష్టి లేదు అలాంటి స్త్రీ నేటికి సమానత్వాన్ని అందుకోలేక పోతుంది అని అన్నారు.. ఆమె పట్ల ఆధునిక యుగంలోనూ అడుగడుగునా కుల, మత, ప్రాంత వివక్ష కొనసాగుతున్నది. గృహిణి లేకుండా ఇల్లు నడవడం అసాధ్యం అయినప్పటికీ మహిళా తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తుంది. చాలామంది మహిళలు ఇప్పటికీ పురుషుల నిర్ణయాలపై ఆధారపడవలసి ఉంది. 1910 నుండి అంటే 115 సంవత్సరాలు నుండి మొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి సంవత్సరం మార్చి 8 నిర్వహిస్తూ.. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.. కేంద్రంలో పరిపాలిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి. 200 సంవత్సరం క్రితం ఏర్పడిన మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ భారతదేశ ప్రజల మీద బలంగా అమలు చేయాలని చూస్తున్నది. దీనికి వ్యతిరే కంగా మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు యాకమ్మ,,అచ్చాలి, స్వరూప,మల్లమ్మ, పద్మ,అరుణ,లక్ష్మి, మర్య,వీరలక్ష్మి, పద్మ, రేణుక, రంగమ్మ, సోమలక్ష్మి,వాసవి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు

# అతను జట్టులో ఉండగా టీమిండియా కప్ గెలిచిన చరిత్రే లేదు..!




ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. ఛాంపియన్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగే ఫైనల్లో టీమిండియా, న్యూజిలాండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్‌లో టీమిండియా విజయం సాధించి ఫైనల్‌కు చేరగా, రెండో సెమీ ఫైనల్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు తలపడగా, కివీస్ జట్టు విజయాన్ని అందుకుని ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఆదివారం టీమిండియాతో న్యూజిలాండ్ ఫైనల్‌లో తలపడనుంది. దుబాయ్ వేదికగా టీమిండియా, కివీస్ జట్లు పోటీ పడనున్నాయి. లీగ్ దశలో న్యూజిలాండ్‌ను భారత జట్టు ఓడించింది. ఇదే ఫలితాన్ని ఫైనల్లో కూడా పునరావృతం చేయాలని టీమిండియా భావిస్తోంది. లీగ్ దశలో ఎదురైన పరాభవానికి పగ తీర్చుకోవాలని న్యూజిలాండ్ ప్రణాళికలు రచిస్తోంది. ఇదిలా ఉంటే టీమిండియాను ప్రస్తుతం ఓ సెంటిమెంట్ భయపెడుతోంది. ఒక సెంటిమెంట్ టీమిండియా ఫ్యాన్స్‌ను తెగ కలవరపెడుతోంది. అది ఏమిటంటే టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ షమీ ఉన్న సమయంలో ఇప్పటి వరకు టీమిండియా ఒక్కసారి కూడా ఎటువంటి ఐసీసీ టైటిల్స్ గెలవలేదు. షమీ ఇప్పటి వరకు చాలానే ఐసీసీ ట్రోఫీలు ఆడాడు. కానీ అతను టీంలో ఉన్న సమయంలో జట్టు ఒక్క కప్ గెలిచింది లేదు. 2015 వన్డే వరల్డ్ కప్, 2019 వన్డే వరల్డ్ కప్, 2023 వన్డే వరల్డ్ కప్, 2021, 2023 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్స్ ఇలా షమీ ఆడిన ఏ ఐసీసీ ఈవెంట్‌లో కూడా టీమిండియా గెలవలేదు. 2024లో షమీ టీ20 వరల్డ్ కప్ ఆడలేదు. కానీ ఆ టీ20 వరల్డ్ కప్ గెలిచి భారత జట్టు వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. ప్రస్తుతం టీమిండియా ఛాంపియన్ ట్రోఫీలో అదరగొడుతోంది. పైగా వరుస విజయాలు సాధిస్తూ, ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఈసారి ఎలాగైనా కప్ గెలవాలనే కసి టీమిండియా ఆటగాళ్లలో కనిపిస్తోంది. కానీ షమీ సెంటిమెంట్ గుర్తుకు రావడంతో అభిమానులు భయపడిపోతున్నారు.

అయితే ప్రస్తుతం షమీ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ప్రతీ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ వేస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. దీంతో ఆ బ్యాడ్ సెంటిమెంట్‌ను తప్పని షమీ ప్రూ చేస్తాడని క్రికెట్ ఫ్యాన్స్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మరి నిజంగానే షమీ ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ అందిస్తాడేమో చూడాలి.

# ఓన్లీ న్యూజిలాండ్ తేల్చేసిన రవిశాస్త్రి ట్రోలింగ్ స్టఫ్




ఛాంపియన్స్ ట్రోఫీ.. తుదిదశకు చేరుకుంది. ఇంకొక్క రోజే బాకీ. ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఫైనల్ గేమ్ మొదలవుతుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం దీనికి వేదిక. టైటిట్ హాట్ ఫేవరెట్‌గా బరిలో దిగిన భారత జట్టును ఎదుర్కొనబోతోంది న్యూజిలాండ్. లీగ్ దశలో న్యూజిలాండ్‌ను మట్టికరిపించింది భారత్. దీన్నీ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. ఈ పరిస్థితుల్లో- ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్ విజేతపై తన అంచనాలను వెల్లడించాడు టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి. భారత్‌ను ఫేవరెట్‌గా పేర్కొంటూనే- న్యూజిలాండ్‌ను ఏ మాత్రం తక్కువగా అంచనా వేయలేమని హెచ్చరించారు. భారత్‌ను ఓడించగలిగే జట్టు ఏదైనా ఉందంటే అది న్యూజిలాండ్ మాత్రమే తేల్చి చెప్పారు. భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోన్నప్పటికీ- గెలిచే అవకాశాలు పరిమితంగా ఉన్నాయని పేర్కొన్నాడు. ది ఐసీసీ రివ్యూలో మాట్లాడాడు రవిశాస్త్రి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌పై తన అంచనాలను వెల్లడించాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని డిపార్ట్‌మెంట్లల్లోనూ న్యూజిలాండ్.. భారత్‌కు ధీటుగా ఉందని కితాబిచ్చాడు. టీమిండియాను ఓడించగల సత్తా ఒక్క కివీస్‌కే ఉందని తేల్చి చెప్పాడు. బ్యాటింగ్ మెషీన్ విరాట్ కోహ్లీ ఫామ్.. మ్యాచ్‌ను మలుపు తిప్పగలుగుతుందని రవిశాస్త్రి పేర్కొన్నాడు. ప్రత్యర్థి టీమ్‌లో కేన్ విలియమ్సన్.. అతనికి ధీటుగా రాణించగలడని అన్నాడు. జట్టు అవసరాలకు తగ్గట్టుగా కీలక సమయాల్లో రాణించగల సామర్థ్యం విలియమ్సన్‌కు ఉందని చెప్పాడు. ఇప్పుడున్న ఫామ్ ప్రకారం చూసుకుంటే విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర అత్యంత విలువైన ప్లేయర్లని, బ్యాటింగ్‌కు అదనపు బలమని వ్యాఖ్యానించాడు. ఒక్క 10 పరుగులు చేస్తే- ఇక వారిని ఆపడం కష్టతరమని అన్నాడు. అటు కేన్ విలియమ్సన్ అదే స్థాయిలో సత్తా చాటుతున్నాడని గుర్తు చేశాడు. దక్షిణాఫ్రికాపై రచిన్ రవీంద్రతో కలిసి కేన్ సెంచరీ చేయడం అద్భుతమని ప్రశంసించాడు. 25 ఏళ్ల వయస్సులోనే రచిన్ రవీంద్ర ఐసీసీ వన్డే టోర్నమెంట్లల్లో అయిదు సెంచరీలు సాధించడం అసాధారణమైన విషయమని రవిశాస్త్రి చెప్పాడు. రచిన్ రవీంద్ర క్రీజ్‌లో కదిలే విధానం తనకు చాలా ఇష్టమని, అతడిలో ఓ రకమైన ఫ్లూయెన్సీ ఉందని, అది చూడటానికి అద్భుతంగా ఉంటుందని అన్నాడు.

క్రీజ్‌లో రచిన్ స్వేచ్ఛగా కదులగలడని, కట్, స్వీప్ షాట్లను అద్భుతంగా ఆడతాడని చెప్పాడు. ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొనడంలో నిష్ణాతుడని పేర్కొన్నాడు. రచిన్‌లో మంచి టెంపర్‌మెంట్ ఉందని చెప్పాడు. నిలకడగా రాణించడం విలియమ్సన్ ప్రధాన బలమని పేర్కొన్నాడు. ఎలాంటి హడావుడి లేకుండా, ప్రశాంతంగా ఉంటాడని, ధ్యానంలో కూర్చున్న ఓ రుషిలా ఉంటాడని చెప్పాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ విజేతపై అంచనాలివే..!

భారత్-న్యూజీలాండ్ మధ్య రేపు దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ పై క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. అలాగే ఈ మ్యాచ్ లో భారత్ క్లియర్ ఫేవరెట్ గానే బరిలోకి దిగుతోంది. అయినా ఐసీసీ టోర్నీల్లో ముఖ్యంగా నాకౌట్ మ్యాచ్ ల్లో కివీస్ కు ఉన్న రికార్డు నేపథ్యంలో క్రికెట్ విశ్లేషకులు అంత సులువుగా భారత్ ను విజేతగా తేల్చేసేందుకు జంకుతున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ఏఐ ప్లాట్ ఫామ్స్ ఛాట్ జీపీటీ, గూగుల్ జెమిని, డీప్ సీక్ తమ అంచనాల్ని వెల్లడించాయి. భారత్-కివీస్ మధ్య జరిగే ఫైనల్ పై ప్రపంచవ్యాప్తంగా పలువురు క్రికెటర్లు, మాజీలు, క్రీడా విశ్లేషకులు, బాబాలు, బెట్టింగ్ సంస్థలు కూడా తమ జోస్యాల్ని వెల్లడిస్తున్నాయి. ఇదే క్రమంలో ఏఐ ప్లాట్ ఫామ్స్ అయిన ఛాట్ జీపీటీ, గూగుల్ జెమిని, డీప్ సీక్ తమ అంచనాల్ని ప్రకటించాయి. ఇందులో ముందుగా గూగుల్ జెమినీ ప్రకారం భారత్-కివీస్ మధ్య విజేతను తేల్చడం అంత సులువు కాదు, అయితే భారత్ కు ఎడ్జ్ మాత్రం ఇవ్వొచ్చని తెలిపింది. మరో ఏఐ సంస్థ ఛాట్ జీపీటీ మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ను టీమిండియా ఎగరేసుకుపోతుందని అంచనా వేసింది. విరాట్ కోహ్లీ, శ్రేయర్ అయ్యర్ వంటి స్టార్ ప్లేయర్ల ప్రదర్శన చూస్తే రోహిత్ సేనకు టైటిల్ గెలిచే అవకాశం ఉందని ఛాట్ జీపీటీ తెలిపింది. అలాగే మరో ఏఐ సంస్థ డీప్ సీక్ మాత్రం భారత్-కివీస్ మధ్య విజేతను నిర్ణయించడం సులువు కాదని తేల్చేసింది. ఎందుకంటే ఇరుజట్లూ బలంగా కనిపిస్తున్నాయని తెలిపింది. భారత్ అనుభవం వారికి ఎడ్జ్ ఇస్తున్నా, కివీస్ పోరాట పటిమను కూడా తక్కువ అంచనా వేయలేమని డీప్ సేక్ వెల్లడించింది. మరో ఏఐ ప్లాట్ ఫారం మైక్రోసాఫ్ట్ కో పైలట్ మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ పై భారత్ కు క్లియర్ ఎడ్జ్ ఉందని తెలిపింది. భారత్ కు టైటిల్ గెలిచే అవకాశాలు




పుష్కలంగా ఉన్నాయని వెల్లడించింది. టీమిండియా బలమైన లైనప్ తో పాటు స్థిరమైన ఆటతీరు కూడా ఇందుకు కారణంగా తెలిపింది. మరో సంస్థ ఆంత్రోపిక్ కు చెంది క్లాడ్ కూడా భారత్ కే విజయావకాశాలు ఉన్నాయని తెలిపింది.

# మ్యాచ్ మధ్యలో కోహ్లీని రెచ్చగొట్టా.. సంచలన విషయం బయటపెట్టిన పాకిస్తాన్ స్పిన్నర్..

ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్ వేదికగా ఇండియా, పాకిస్తాన్ జట్లు తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో కింగ్ కోహ్లీ సెంచరీతో కదం తొక్కి టీమిండియాను గెలిపించాడు. ఆ మ్యాచ్‌లో పాకిస్తాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఆకట్టుకున్నాడు. పది ఓవర్లు బౌలింగ్ చేసి 28 పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన గిల్ వికెట్ తీశాడు. ఐసీసీ ట్రోఫీలలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ఇరు దేశాల ప్రేక్షకులు మాత్రమే కాదు.. మైదానంలోని ఆటగాళ్లు కూడా ఉద్వేగాలను ప్రదర్శిస్తూ ఉంటారు. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీ భాగంగా దుబాయ్ వేదికగా ఇండియా, పాకిస్తాన్ జట్లు తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో కింగ్ కోహ్లీ సెంచరీతో కదం తొక్కి టీమిండియాను





గెలిపించాడు. ఆ మ్యాచ్‌లో పాకిస్తాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఆకట్టుకున్నాడు. పది ఓవర్లు బౌలింగ్ చేసి 28 పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన గిల్ వికెట్ తీశాడు. శుభ్‌మన్ గిల్ అవుట్ అయిన తర్వాత పెవిలియన్ వైపు చూపిస్తూ అబ్రార్ సంజ్ఞలు చేసిన సంగతి తెలిసిందే. అయితే మ్యాచ్ మధ్యలో కోహ్లీని కూడా అబ్రార్ రెచ్చగొట్టాడట. ఆ విషయాన్ని తాజాగా అబ్రార్ పంచుకున్నాడు. కోహ్లీ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో నేను అతడి దగ్గరకు వెళ్లి.. నా బౌలింగ్‌లో సిక్స్ కొట్టు అని అడిగా. అయితే కోహ్లీ అప్పుడు కోపంగా లేడు. కోహ్లీ గొప్ప బ్యాటర్ మాత్రమే కాదు.. గొప్ప మనిషి కూడా అని అబ్రార్ అన్నాడు. మ్యాచ్ అనంతరం షేక్ హ్యాండ్ ఇస్తూ.. బాగా బౌలింగ్ చేశావు అని తనను కోహ్లీ మెచ్చుకున్నట్టు కూడా అబ్రార్ చెప్పాడు. లికోహ్లీకి బౌలింగ్ చేయాలనేది నా చిన్నప్పటి కల. ఏదో ఒకరోజు కోహ్లీకి బౌలింగ్ చేస్తానని అండర్-19 ఆడుతున్నప్పుడే తోటి ఆటగాళ్లకు చెప్పేవాడిని. నా కల దుబాయ్‌లో తీరింది.

## ఆ టీమ్‌కు మాజీ స్టార్ ప్లేయర్ అడ్వాన్స్డ్ విషెస్



ఛాంపియన్స్ ట్రోఫీ.. తుదిదశకు చేరుకుంది. ఇంకొక్క రోజే బాకీ. ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఫైనల్ గేమ్ మొదలవుతుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం దీనికి వేదిక. టైటిట్ హాట్ ఫేవరెట్‌గా బరిలో దిగిన భారత జట్టును ఎదుర్కొనబోతోంది న్యూజిలాండ్. లీగ్ దశలో న్యూజిలాండ్‌ను మట్టికరిపించింది భారత్. దీన్నీ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. ఈ పరిస్థితుల్లో- ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్ విజేతపై తన అంచనాలను వెల్లడించాడు టీమిండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్. కొద్దిసేపటి కిందటే రాంచీలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడాడు. భారత్ గెలుపుపై ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశాడు. అడ్వాన్స్డ్ విషెస్ తెలియజేస్తోన్నానని చెప్పాడు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం పిచ్‌ను దృష్టిలో ఉంచుకుని చూస్తే భారత తుదిజట్టులో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని హర్భజన్ సింగ్ అంచనా వేశాడు. ఫైనల్స్‌లో కూడా నలుగురు స్పిన్నర్లను ఆడిస్తారని అనుకుంటోన్నట్లు చెప్పాడు. అందుకే- గెలుపుపై ధీమా ఉందని వ్యాఖ్యానించాడు. తుదిజట్టులో ఎలా మార్పులు ఉండవో.. రిజల్ట్‌లోనూ ఎలాంటి మార్పులు ఉండబోవంటూ తేల్చి చెప్పారు. ఫైనల్స్‌లో కేప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్.. ధాటిగా ఆడాల్సిన అవసరం ఉందని, ఫామ్‌లోకి రావాలని హర్భజన్ పేర్కొన్నాడు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ తిరుగులేని ఫామ్‌లో కొనసాగుతున్నాడని, ఇదే దూకుడు ఫైనల్స్‌లోనూ ప్రదర్శించడం ఖాయమని జోస్యం చెప్పాడీ టర్బొనేటర్. శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్.. సెటిల్డ్‌గా ఆడుతున్నారని అన్నాడు. న్యూజిలాండ్ నిలకడగా ఆడితే భారత్‌కు గట్టి పోటీ ఇవ్వగలుగుతుందని వ్యాఖ్యానించాడు హర్భజన్ సింగ్. ఆ జట్టు ఎలా ఆడుతుందనేది ముందుగా అంచనా వేయలేమని, ఏ రోజుకారోజు ఆట ఆధారంగా రాణిస్తుంటుందని పేర్కొన్నాడు. దీనికి భిన్నంగా భారత్ నిలకడగా సత్తా చాటుతోందని చెప్పాడు.

## టీమిండియాకు బిగ్ షాక్.. ఫైనల్‌కు ముందు భారత స్టార్ ప్లేయర్‌కు గాయం..



ఎంతో రసవత్తరంగా సాగి, క్రికెట్ ప్రేమికులను ఆకట్టుకున్న ఛాంపియన్స్ ట్రోఫీ చివరి అంకానికి చేరుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు సమయం దగ్గర పడుతోంది. భారత్, న్యూజిలాండ్ జట్లు హోరాహోరీ పోరుకు సిద్ధమవుతున్నాయి. మెగా ఫైనల్ కోసం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అయితే కీలక ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ° గాయం అయినట్టు వార్తలు వస్తున్నాయి. ఫైనల్‌కు ముందు జరగాల్సిన ప్రాక్టీస్ సెషన్‌కు కోహ్లీ దూరమయ్యాడని, అతను గాయంతో ఇబ్బంది పడుతున్నాడని ఓ వార్తా సంస్థ పేర్కొంది. ప్రాక్టీస్ సెషన్‌లో పేసర్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న టైమ్‌లో విరాట్ కోహ్లీకి గాయమైందని తెలుస్తోంది. బౌలర్ వేసిన బంతి నేరుగా మోకాలికి తగలడంతో కోహ్లీ మైదానాన్ని వీడినట్టు సమాచారం. గాయం అయిన చోట ఫిజియో చేత ప్రాథమిక చికిత్స చేయించుకున్నట్టు తెలుస్తోంది. గాయం తగిలిన చోట పెయిన్ కిల్లర్ స్ప్రే చేసి, బ్యాండేజ్ చుట్టారని, ఆ వెంటనే కోహ్లీ విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిపోయాడని సమాచారం కీలక ఫైనల్ మ్యాచ్‌కు ముందు కోహ్లీ గాయపడ్డాడన్న వార్త రావడంతో అభిమానుల్లో టెన్షన్ మొదలైంది. అయితే కోహ్లీకి అయిన గాయం అంత తీవ్రమైనది కాదని తెలుస్తోంది. గాయం తీవ్రత తక్కువేనని ఫైనల్ మ్యాచ్‌కు కోహ్లీ సిద్ధంగా ఉంటాడని మేనేజ్‌మెంట్ ధీమాగా ఉంది. ఈ టోర్నీలో టీమిండియాకు కోహ్లీ ఎంత కీలకంగా మారాడో తెలిసిందే. ముఖ్యంగా ఛేజింగ్‌లో కోహ్లీ కీలకంగా వ్యవహరిస్తూ జట్టును విజయతీరాలకు చేర్చుతున్నాడు.

## హెచ్‌సీఎల్ ఫౌండర్ కీలక ప్రకటన.. కుమార్తెకు భారీ గిఫ్ట్

ప్రముఖ టెక్ సంస్థ వ్యవస్థాపకుడు, బిలియనీర్ శివ్ నాడార్, తన వ్యూహాత్మక వారసత్వ ప్రణాళికలో భాగంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, కార్ప్, వామా ఢిల్లీ సంస్థల్లో 47% వాటాను తన కుమార్తె రోష్ని నాడార్ మల్హోత్రాకు బహుమతిగా ఇచ్చారు. దీంతో ఈ నిర్ణయం నాడార్ కుటుంబానికి, గ్రూప్‌కి ఒక కొత్త దశను సూచిస్తుంది. టెక్నాలజీస్ సంస్థ ప్రస్తుతం భారతదేశంలో మూడో అతిపెద్ద ఐటీ కంపెనీగా కొనసాగుతోంది.

వ్యూహాత్మక వారసత్వ ప్లాన్‌శివ్ నాడార్, 1976లో స్థాపించారు. ఆ తర్వాత ఈ సంస్థను ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దారు. ఇప్పుడు ఆయన కుమార్తె రోష్ని నాడార్ మల్హోత్రా, టెక్నాలజీస్ ప్రస్తుత ఛైర్‌పర్సన్?గా ఉన్నారు. ఈ 47% వాటా బహుమతితో, ఆమెకు సంస్థలో



మరిన్ని అధికారాలు, నియంత్రణ అవకాశాలు లభిస్తాయి. ఈ నిర్ణయం శివ్ నాడార్ వ్యూహాత్మక వారసత్వ ప్రణాళికలో భాగంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. నాడార్ కుటుంబం, గ్రూప్‌ను భవిష్యత్తులో కూడా విజయవంతంగా కొనసాగించడానికి ఈ నిర్ణయాన్ని తీసుకుంది. రోష్ని నాడార్ మల్హోత్రా, ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో ఈ కొత్త బాధ్యతలు ఆమెకు మరిన్ని అవకాశాలను అందిస్తాయి. మహిళా దినోత్సవం సందర్భంగా..ఈ నిర్ణయాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తీసుకోవడం విశేషం. ఇది మహిళల శక్తిని, నాయకత్వాన్ని ప్రోత్సహించడానికి తీసుకున్న కీలక నిర్ణయమని చెప్పవచ్చు. శివ్ నాడార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ క్రమంలో వారి శక్తిని గుర్తించి, ప్రోత్సహించడం చాలా అవసరమని వెల్లడించారు. మల్హోత్రా సిద్ధం..ఈ క్రమంలో రోష్ని నాడార్ మల్హోత్రా, తన బాధ్యతలను మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆమెకు ఉన్న అనుభవం, నైపుణ్యాలు, గ్రూప్‌ను మరింత అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి. ఆమెకు ఉన్న వ్యాపార దృష్టి,కొత్త దిశలో నడిపించనుంది. ఈ నిర్ణయం గ్రూప్ మార్కెట్ స్థితిని కూడా ప్రభావితం చేయనుంది. రోష్ని నాడార్ మల్హోత్రా, కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా, సంస్థ వ్యూహాలను అభివృద్ధి దిశలను మార్చనున్నారు. ఇదికొత్త అవకాశాలను తీసుకొచ్చి, మార్కెట్‌లో మరింత పోటీని పెంచనుంది. ఈ నిర్ణయం మరింత బలంగా, సమర్థవంతంగా మార్చడానికి దోహదం చేస్తుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కూతురు శ్రీజ విడాకులపై తొలిసారి నోరు విప్పిన చిరంజీవి



ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. నాగబాబు చిరంజీవితో పాటు వారి సోదరీమణులు, తల్లి అంజనాదేవి కూడా ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన ఫ్యామిలీ విషయాలను ఆయన అభిమానులతో పంచుకున్నారు.ఇంటర్వ్యూలో అంజనమ్మ తమ పిల్లలను ఎలా పెంచి పోషించారనే అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా చిరంజీవి తన రెండో కూతురు శ్రీజ వైవాహిక జీవితం గురించి ప్రస్తావించారు.

ఆమె వైవాహిక జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకుల గురించి చిరంజీవి తొలిసారి మాట్లాడారు. శ్రీజ తన జీవితంలో ఎదురైన తీవ్ర సమస్యలను నానమ్మ అంజనమ్మ వద్దకు వెళ్లి సలహాలు తీసుకున్న సంగతిని చిరంజీవి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నానమ్మ మాటలు విన్న తర్వాత శ్రీజ దృఢంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు.నానమ్మ అంజనమ్మ మాటలు ఆమెకు ఎంతో ధైర్యాన్నిచ్చేవని శ్రీజ చెప్పిందని చిరంజీవి వెల్లడించారు.ఎవరో ఒక వ్యక్తి వల్ల నీ జీవితం ఆగిపోవద్దు.. నీవు నిన్ను నీవు నిరూపించుకోవాలి, ముందుకు సాగాలి అని అంజనమ్మ శ్రీజకు ఇచ్చిన మద్దతును చిరంజీవి వివరించారు.చిరంజీవి రెండో కూతురు శ్రీజ వైవాహిక జీవితం అందరికి తెలిసిందే.19 ఏళ్ల వయస్సులోనే శ్రీజ ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకుంది. శ్రీజ మొదట భరద్వాజ్ అనే వ్యక్తిని ప్రేమించింది. పెద్దలను ఎదురించి మరి అతన్ని వివాహం చేసుకుంది. శ్రీజ ప్రేమ వివాహం అప్పట్లో పెను సంచలనం సృష్టించిందనే చెప్పాలి. ఆ సమయంలో చిరంజీవి, పవన్ కల్యాణ్‌లపై శ్రీజ సంచలన ఆరోపణలు చేసింది.తన కుటుంబ నుంచి తనకు ప్రాణహాని ఉందని చెప్పి శ్రీజ సంచలనం సృష్టించింది. భరద్వాజ్‌తో శ్రీజ కాపురం కొన్నాళ్లు బాగానే సాగింది. కూతురు పుట్టిన తర్వాత భర్త భరద్వాజ్‌తో విభేదాలు రావడంతో..అతనికి విడాకులు ఇచ్చింది. విడాకుల అనంతరం తిరిగి కుటుంబానికి దగ్గరైంది.పెద్దలు కుదిర్చిన వ్యక్తిని శ్రీజ రెండో వివాహం చేసుకుంది. శ్రీజ రెండో భర్త కల్యాణ్ ఒకటి రెండు సినిమాల్లో హీరోగా కూడా నటించాడు.

## 'టుక్ టుక్' మూవీ టీం కొత్త ప్రయోగం టెక్నాలజీతో సాంగ్ షూట్

తెలుగు సినిమా స్థాయి రోజురోజుకీ మరింత పెరుగుతోంది. బాహుబలితో ప్రపంచ వ్యాప్తంగా టాలీవుడ్ కి గుర్తింపు దక్కింది. నాటి నుంచి అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో మన సినిమాలు కూడా హాలీవుడ్ సినిమాలతో పోటీపడుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా సినిమాను ప్రేక్షకులకు మరింత కనెక్ట్ చేసేందుకు చిత్ర బృందం కొత్త కొత్త ప్రయోగాలతో ముందుకు వస్తున్నారు. రెగ్యులర్ ఇంటర్వ్యూలు, ప్రెస్ మీట్స్, ఈవెంట్స్ కాకుండా ఇంకాస్త కొత్తగా ఆలోచిస్తున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సినిమాల్లోకి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే టుక్ టుక్ మూవీ టీం సరికొత్త ప్రయోగం చేసింది.తొలిసారిగా భారతీయ సినిమా చరిత్రలోనే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో ఓ పాటను షూట్ చేశారు. టుక్ టుక్ సినిమాలో 'ఏలా అల తీపికోరే పూలతోట' అంటూ సాగే పాట విజువల్స్ ఏఐ టెక్నాలజీతో రూపొందించారు. సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో.. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ ముఖ్యతారలుగా



నటిస్తున్నారు. ఇక ఈ పాటకు డైరెక్టర్ కృష్ణనే సాహిత్యం అందించగా.. సంతు ఓంకార్ స్వరాలు అందించారు. ఏఐ ఈ పాటను బ్యూటిఫుల్‌గా పిక్చరైజ్ చేసిందని కామెంట్స్ చేస్తున్నారు.ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటున్న ఈ సినిమా మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. ఏఐ టెక్నాలజీతో పాటను చిత్రీకరించడం ఎంతో ఆనందంగా ఉందని.. తప్పకుండా థియేటర్‌లో ఆడియన్స్ ఈ పాటను ఎంజాయ్ చేస్తారని వెల్లడించారు.ఇక రీసెంట్ గానే సందీప్ కిషన్, రీతూ వర్మ జంటగా నటించిన మజాకా సినిమా రిలీజ్ అయ్యింది. 'మన్మథుడు' ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేశ్ దండా, ఉమేష్ కేఆర్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాకి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించారు. మహా శివరాత్రి పండగ సందర్భంగా ఫిబ్రవరి 26న ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ను రిలీజ్ అయ్యింది. అయితే ఆశించిన స్థాయిలో ఈ సినిమా ప్రేక్షకులను అలరించలేకపోయింది.ఈ సినిమా కోసం కూడా కొత్త ప్రమోషనల్ స్ట్రాటజీతో పబ్లిసిటీ చేసింది మూవీ యూనిట్. సాంగ్ షూటింగ్ ని లైవ్ లో చూపించడం హాట్ టాపిక్ అయ్యింది. ఇక ఇప్పుడు ఏకంగా ఒక క్రియేట్ చేయడం మరింత కొత్తగా ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# ప్రముఖ నటుడుతో క్రికెటర్ భార్య ఎఫైర్.. పెళ్లికి ముందే ప్రెగ్నెంట్



సినీ ఇండస్ట్రీలో ఎఫైర్స్ అనేవి సర్వ సాధారణం. హీరో, హీరోయిన్ల మధ్య రొమాన్స్, ఎఫైర్లు చాలానే తెర మీదకు వచ్చాయి వస్తున్నాయి కూడా. సౌత్‌లో పోలిస్తే బాలీవుడ్ ఇలాంటివి కాస్తా ఎక్కువే అని చెప్పాలి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. ఇప్పుడున్న హీరో , హీరోయిన్లందరూ కూడా ఒకరితో రిలేషన్ మెయిన్‌టైన్ చేసి, మరొకరిని వివాహం చేసుకున్నా వారే. మెచురిటీ పేరుతో వారు శృంగారం గురించి కూడా బహిరంగంనే మాట్లాడుతుంటారు. స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా భార్య నటాషా స్టాంకోవిచ్ కూడా బాలీవుడ్ హీరోయిన్ అనే విషయం అందరికి తెలిసిందే.సెర్బియాకు చెందిన నటాషా తొలుత కొన్ని రియాల్టీ షోల్లో కనిపించింది. 2013లో వచ్చిన 'సత్యాగ్రాగం' మూవీతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. ఆ తరువాత పలు హిట్ సినిమాల్లో నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. క్రికెటర్ హార్దిక్ పాండ్యాతో పరిచయం ఏర్పడటం ..ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారడం అన్ని కూడా చక చక జరిగిపోయాయి. కొన్నాళ్లు రిలేషన్‌లో వీరిద్దరు..కరోనా సమయంలో సైలెంట్‌గా పెళ్లి చేసుకున్నారు. అయితే నటషా పెళ్లికి ముందే గర్భవతి కావడంతోనే వీరు ఎటువంటి హడావిడి లేకుండా పెళ్లి తతంగ పూర్తి చేశారు. వీరికి ఓ బాబు ఉన్నాడు. . హార్దిక్ పాండ్యా కంటే వయస్సులో అతడి భార్య నటాషా ఏడాదిన్నర పెద్దది కావడం విశేషం.ఇదిలా ఉంటే నటషా హర్దిక్ పాండ్యా కన్నా ముందు మరో వ్యక్తిని ప్రేమించింది. అలీ గోని అనే టీవీ నటుడితో నటాషా చాలా కాలం పాటు ప్రేమాయణం సాగించింది. అలీ గోనితో కలిసి 'నాచ్ బలియే' అనే రియాల్టీ షోలో కూడా పాల్గొంది.అలీ గోని, నటాషా మధ్య అభిప్రాయభేదాలు రావడంతో బ్రేకప్ చెప్పుకుని విడిపోయారు. ఆ సమయంలో ఇద్దరూ భిన్నమైన సంస్కృతులకు చెందిన వారు కావడంతో విడిపోయామని ప్రకటించారు.

# 'ఛావా' మూవీ తెలుగులో ఫస్ట్ డే కలెక్షన్స్.. ఎన్ని కోట్లు అంటే?




బాలీవుడ్ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో విక్కీ కౌశల్ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన సినిమా 'ఛావా'. ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమా గత నెలలో హిందీలో రిలీజ్ అయ్యింది. అదిరిపోయే టాక్ తో బాలీవుడ్ లో ఈ సినిమా రికార్డులు కొల్లగొడుతోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో విక్కీ కౌశల్ నటించడం జాదు జీవించేశారు అని చెప్పవచ్చు. ఈ సినిమాతో శంభాజీ మహారాజ్ వీరత్వం గురించి మరింత మందికి తెలిసిందని బాహాటం గానే వ్యాఖ్యానిస్తున్నారు. థియేటర్‌లలో సైతం ప్రేక్షకులు ఎమోషనల్ అవుతున్న వీడియోలు వైరల్‌అవుతున్నాయి.

ఈ క్రమంలోనే ఈ సినిమాను తెలుగులో సైతం రిలీజ్ చేసేందుకు గీతా ఆర్ట్స్ ముందుకు వచ్చింది. తెలుగు వెర్షన్ ని సైతం మార్చి 7వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశారు. ఈ చిత్రానికి తెలుగులో భారీ ఓపెనింగ్స్ రావడం కష్టమే అని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని రేంజ్ రెస్పాన్స్ ఇవ్వడం తో ట్రేడ్ పండితులు సైతం షాక్ కి గురిఅవుతున్నారు. మంచి సినిమాని మన ఆడియన్స్ ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఆదరిస్తారు అనడానికి ఈ సినిమా ఒక ఉదాహరణ అని చెప్పొచ్చు.ఈ చిత్రానికి మొదటి రోజు తెలుగు రాష్ట్రాల నుండి రెండు కోట్ల 45 లక్షల రూపాయిల నెట్ వసూళ్లు వచ్చాయట. గ్రాస్ వసూళ్లు మూడు కోట్ల రూపాయలకు పైగానే ఉందని తెలుస్తోంది. బుక్ మై షో లో ప్రస్తుతం ఈ సినిమాకి గంటకు నాలుగు వేలకు పైగా టిక్కెట్లు అమ్ముడవుతున్నాయని సమాచారం. మొదటి రోజు మూడు కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లు వస్తే, రెండవ రోజు కచ్చితంగా నాలుగు కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వస్తుందని అంచనా వేస్తున్నారు.

ఇక వీకెండ్‌లో కచ్చితంగా కలెక్షన్స్ పెరిగే ఛాన్స్ ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరోవైపు మహేష్ బాబు, వెంకటేష్ కలిసి నటించిన 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమా కూడా రీ రిలీజ్ అయిన కారణంగా ఛావా తెలుగు వసూళ్లపై ప్రభావం కొంత మేరకు ఉన్నట్లు భావిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది తెలుగు ప్రేక్షకులు హిందీలో చూడటంతో పాటు.

## హాలీవుడ్‌నే బుట్టలో పడేసిన బ్యూటీ..ఆ ఒక్క సీన్‌తో ఫుల్ ఫేమస్



మాయ ఎస్ కృష్ణన్ ఈ పేరు ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో సంచలనంగా మారిందనే చెప్పాలి.మీటూ ఉద్యమం సమయంలో మాయ ఎస్ కృష్ణన్ పేరు మార్మోగిపోయింది.అయితే ఇప్పుడు ఏకంగా హాలీవుడ్ స్థాయిలో ఈ అమ్మడు క్రేజ్ సంపాదించుకుంది. మాయా ఎస్. కృష్ణన్ సౌత్ నటి. ఆమె ప్రధానంగా తమిళ చిత్ర పరిశ్రమలో పనిచేస్తుంది. ఆమె "వానవిల్ వాజ్కై" (2015) అనే సంగీత చిత్రంతో అరంగేట్రం చేసింది. ఆమె "విక్రమ్" (2022), "లియో" (2023) వంటి పలు చిత్రాలలో సహాయక పాత్రలను పోషించింది. 2023లో ఆమె "బిగ్ బాస్ 7"లో ఒక పోటీదారుగా పాల్గొంది.నటిగానే కాకుండా, ఆమె యూట్యూబ్ స్కెచ్ కామెడీల ద్వారా కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఆమె సృష్టించిన "మంజుల" అనే పాత్ర గత కొన్ని నెలల్లో వైరల్ అయింది. దీనివల్ల ఆమెకు భారీగా ఫాలోయింగ్ పెరిగి, డిజిటల్ ప్రపంచంలోనూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంది.తాజాగా అమ్మడు ఖ్యాతీ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. ఆమె 2025 ఆస్కార్ రెడ్ కార్పెట్‌కు తన ప్రత్యేక శైలికి పేరుగాంచిన స్టైలిస్ట్ పోషెన్‌తో కలిసి పనిచేయనుంది. హాలీవుడ్ ఫ్యాషన్ ప్రపంచంలో ట్రెండ్ సెట్టర్‌గా గుర్తింపు పొందిన పోషెంకో, ప్రముఖ ఫొటోగ్రాఫర్ స్టీవ్‌తో కలిసి మాయా ఎస్ కృష్ణన్‌ను ఓ ప్రత్యేక ఫోటోషూట్‌కు ఆహ్వానించాడు.మాయా త్వరలో పారిస్, లాస్ ఏంజిలెస్‌లోనూ ఉందని సమాచారం.

# ఈ హీరోయిన్ ఏ సినిమాలో ఉంటే ఆ సినిమా ఫ్లాపే..!



సినీ ఇండస్ట్రీలో రాణించాలంటే దబ్బకాయ అంత అదృష్టం కూడా ఉండాలి. ముఖ్యంగా హీరోయిన్లుగా రాణించాలంటే చాలా కష్టమనే చెప్పాలి.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్‌కు ఉన్న చాలామంది హీరోయిన్లు అదృష్టం లేక ఫేడ్ అవుట్ అవుతున్నారు. అలా ఫేడ్ అవుట్ అయిన హీరోయిన్లలో దీక్షా సేథ్ కూడా ఒకరు.ఆమె 1990 ఫిబ్రవరి 14 న ఢిల్లీలో జన్మించింది. ఆమె ఫెమినా మిస్ ఇండియా 2009 లో ఫైనలిస్ట్ గా నిలిచింది. 2010 లో వేదం చిత్రంతో ఆమె సినీరంగ ప్రవేశం చేసింది.మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన దీక్షా సేథ్ తర్వాత హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.ఆమె ప్రధానంగా తెలుగు , తమిళ భాషా చిత్రాలలో నటించింది. దీక్షా సేథ్ తెలుగులో వేదం (2010),మిరపకాయ్ (2011),వాంటెడ్ (2011),నిప్పు (2012),ఊ కొడతారా? ఉలిక్కి పడతారా? (2012), రెబల్ (2012) ,నిప్పు (2012)వంటి సినిమాల్లో నటించింది. అలాగే తమిళంలో రాజపట్టై (2011),జాగో (2013),అరవాన్ (2012),మొదలగు సినిమాల్లో నటించింది. విచిత్రం ఏమిటంటే దీక్షా సేథ్ నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌లుగా నిలిచాయి.

ప్రభాస్, అల్లు అర్జున్, రవితేజ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించినప్పటికీ అమ్మడు హిట్ మాత్రం కొట్టలేకపోయింది. దీంతో దీక్షా సేథ్‌కు అవకాశాలు తగ్గిపోయాయి.ఆమె తెరపై కనిపించి చాలా కాలం అయింది. దీంతో ఈ బ్యూటీ గురించి ఇప్పుడు అందరూ గూగుల్‌లో గాలిస్తున్నారు. ఆమె ఇప్పుడు ఎక్కడ ఉంది. ఎలా ఉంది అని తెగ సర్చ్ చేస్తున్నారు. అయితే దీక్షా సేథ్ ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్నారు.అక్కడే ఆమె ఐటీ ఉద్యోగం చేస్తున్నారు.ఆమె సినీ కెరీర్‌లో మొత్తం ఫ్లాప్స్ చిత్రాలే ఉన్నాయి. ఆమె కెరీర్‌లో ఒక్క హిట్ కూడా లేకపోవడం విశేషం.దీంతో ఆమెకు ఆఫర్లు రాకపోవడం ఇండస్ట్రీకి దూరమైంది.

## నటుడిని కాకపోతే ఖచ్చితంగా రాజకీయాల్లోకి వెళ్లేవాడిని కిరణ్ అబ్బవరం



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తనదైన శైలిలో విభిన్న పాత్రలలో నటిస్తూ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. రాజు వారు రాణిగారు సినిమాతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ హీరో.. ఆ తర్వాత ఎస్ ఆర్ కళ్యాణమండపం, సమ్మతమే సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. రీసెంట్ గానే 'క 'చిత్రంతో మంచి హిట్ అందుకున్నాడు.ప్రస్తుతం ఆయన నటిస్తున్న చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తుంది. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మార్చి 14 న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచింది మూవీ యూనిట్. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నటుడుని కాకపోయి ఉంటే ఖచ్చితంగా రాజకీయాల్లోకి వెళ్లేవాడిని అంటూ తన మనసులోని మాటను బయటపెట్టారు.అలానే ఇంకా మాట్లాడుతూ.. జీవితంలో ఏదో ఒకటి పెద్దగా సాధించాలనే కోరిక బలంగా ఉండేదని.. అందుకే హీరో కావాలనుకున్నానని చెప్పారు. అలానే తనకు రాజకీయాలంటే చాలా ఇష్టం అని అన్నారు. రాయలసీమకు చెందిన వ్యక్తిని కావడంతో చిన్నప్పటి నుంచి పాలిటిక్స్ చాలా దగ్గరగా చూశానని చెప్పారు. మంచి, విషయమని.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861